మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
28-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 269
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, శనివారం, తిథి : పౌర్ణమి ఉ.04.17 వరకు, నక్షత్రం: రేవతి, ఉ:07.31 వరకు, వర్జ్యం: సా.03.01-04.32 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.48-08.34 వరకు, రాహుకాలం: ఉ.09.08-10.34 వరకు

కాంగ్రెస్ ఓ పాత ఫోన్..

2014లోనే కాలం చెల్లిన ఫోన్లను వదిలేశారు

కాంగ్రెస్‌పై ప్రధాని వ్యంగ్యాస్త్రాలు

మా హయాంలో 4జీని విస్తరించాం

వేగవంతమైన 5జీ తర్వాత..

ఇప్పుడు 6జీ వైపు అడుగులు వేస్తున్నాం

దేశం విజయాలను సాధించింది

ప్రధాని నరేంద్ర మోడీ

వివరాలు.. 2లో

సవాళ్లను అలవోకగా ఎదుర్కోవాలి

ఐపీఎస్‌ల పాసింగ్ ఔట్ పరేడ్‌కు హాజరైన అమిత్‌షా

175 మంది ఐపీఎస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అమిత్‌షా

దేశానికి సేవలు అందించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేయాలి

ప్రజల భద్రత అందించడంలో మనసులు గెలవాలి

త్వరలో నేర చట్టాల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్): వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు సవాళ్లు విసురుతున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్షా అన్నారు. కర్తవ్య నిర్వహణలో అమరవీరుల బలిదానం ప్రేరణ కావాలని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో 75వ బ్యాచ్ ఐపీఎస్‌ల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. 175 మంది ట్రైనీ ఐపీఎస్‌లు శిక్షణ పూర్తి చేసుకోవడంతో ..మిగతా 10లో

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లోకి మోత్కుపల్లి, నేతి విద్యాసాగర్, దిలీప్ కుమార్

కుటుంబ పాలనను అంతం చేస్తా

కాంగ్రెస్ పార్టీ 70 సీట్లు గెలవబోతోంది

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

2

ఆలోచించి ఓటెయ్యాలి

ఎవరి వైఖరేంటో గమనించాలి

పాలేరులో కరువును పారదోలాం

కందాళను గెలిపిస్తే దళితబంధు ఇస్తాం

డబ్బు కట్టలతో, అహంకారంతో

ప్రజాస్వామ్యాన్ని కొంటామంటున్నరు..

పూటకో పార్టీ మారేవారికి అవకాశమివ్వొద్దు

పాలేరు ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్

తుమ్మల, పొంగులేటిపై విమర్శలు

ఖమ్మం, అక్టోబర్ 27 (మనం బ్యూరో):

ఎవరి వైఖరేంటో గమనించి ఆలోచించి ఓటెయ్యాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. ఎవరో చెప్పారనో.. ఎవరో ఏదో ఇచ్చిండని మోసపోయి ఓట్లు వేయద్దు' అని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెర్వు గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. పూర్తి కరువు ప్రాంతమైన పాలేరు నియోజకవర్గంలో భక్తరామదాసు ప్రాజెక్టు కట్టి నీటిని పారించామని, ఇప్పుడు కరువే లేకుండా పోయిందన్నారు. అనేక రకాలుగా పార్టీలు మారుతారు. వాళ్ల పదవుల కోసం, అవకాశాల కోసం పార్టీలు మారి మాటకూడా మార్చేవారు మనమధ్యనే ఉన్నారు. ఏ పార్టీ, ఏ గవర్నమెంట్ ఏం చేసింది.. ప్రజల కోసం ఆలోచించింది.. మళ్లీ మేనిఫెస్టో.. వాగ్దానం ప్రజల ముందుపెట్టింది. ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఇది చైతన్యం ఉన్న ప్రాంతం. కమ్యూనిస్టులు చాలాకాలం ఎమ్మెల్యేలుగా ఉన్న పని చేసిన ప్రాంతం. ఉద్యమాలు జరిగిన ప్రాంతం. నీతి, నిజాయితీతో, చిత్తశుద్ధితో, ప్రజల కోసం.. ..మిగతా 2లో

కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటేస్తే మజ్లిస్‌కు వేసినట్లే

తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం ప్రత్యేక నిధులను కేటాయించింది

దళితులు, బిసిలను మోసం చేసిన గులాబి పార్టీ: కేంద్ర మంత్రి అమిత్‌షా

విద్యావైద్యానికి బీజేపీ పెద్దపీట వేస్తుంది

అవినీతిని సమూలంగా రూపుమాపుతాం

రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 27 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా కొనసాగుతున్న నియంతృత్వ, కుటుంబ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా విమర్శించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి జనగర్జన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజనుద్దేశించి మాట్లాడుతూ... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా రెపరెపలాడుతుందన్నారు. దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి సిఎం కేసిఆర్ మోసం చేశారని, అంతేకాకుండా దళితులకు మూడెకరాల ..మిగతా 10లో

రామ మందిరం సిద్ధం

2

చిత్రకూట్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుంది

సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, మన పురోగతి, గుర్తింపు కూడా: ప్రధాని

రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధి చెప్పాలి

24 గంటలు కరెంటు కావాలన్నా.. 3 గంటల కావాలా

మహబూబాబాద్‌లో శంకర్ నాయక్‌ను గెలిపించాలి

మానుకోట ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో

పీఓకేలో ప్రజల్ని పాకిస్తాన్ జంతువుల్లా చూస్తోంది

జమ్మూకాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు సంబంధం లేదు..

యూకే పార్లమెంట్‌లో పీఓకే ప్రొఫెసర్..

2

ఓపీఎస్‌ను ఏ ప్రభుత్వం ఆపదు

ఉచిత ల్యాప్‌టాప్‌లు, సబ్సిడీ ఎల్‌పీజీ..

ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే నష్టాలకు రూ.15 లక్షల బీమా

రాజస్థాన్‌లో కాంగ్రెస్ హామీల వర్షం

2

సెకండ్ లిస్ట్ రీలీజ్

45 మందితో తెలంగాణ కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ తన రెండో జాబితాను శుక్రవారం విడుదల చేసింది. 45 మందితో ..మిగతా 2లో

కులం, మతం కాదు.. గుణం చూసి ఓటెయ్యండి

అభివృద్ధి నా కులం, సంక్షేమం నా మతం..: మంత్రి కేటీఆర్

కాంగ్రెస్- బీజేపీ వాళ్ళకు మాత్రమే అభివృద్ధి కనబడటం లేదు..

కేసీఆర్ న్యాయకత్వం మానేరును సజీవ ధారగా మార్చింది

సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకొస్తున్నాం : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 27 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ యువ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ ..మిగతా 2లో

అబద్ధాన్ని అందంగా చెప్పేవాడే కేసీఆర్..

ఎన్నికల్లో స్వతహాగా గెలవలేని కవిత..

ఇతరులను ఎలా గెలిపిస్తుంది

ఎంపీ ధర్మపురి అరవింద్

నిజామాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్): లోకల్, నాన్ లోకల్ అనే వారికి ఒకటే సమాధానం చెబుతున్నాను అని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. బ్రోకర్ ముఖ్యమంత్రి కొడుకు సిరిసిల్లలో లోకల్ అయినప్పుడు ధర్మపురి శ్రీనివాస్ కొడుకుగా నేను లోకల్ నే అవుతాను అని ఆయన వెల్లడించారు. నేల తల్లి నుదిటిన తిలకం పెట్టిన యువతది ఈ కోరుట్ల ప్రాంతం.. నేను ఇక్కడి నుంచి పోటీ చేయడం నా పూర్వజన్మ సుకృతం.. కోరుట్ల నియోజకవర్గం రాజకీయాల్లో పెను ..మిగతా 2లో

మంచిమాట

ఎంత బాగా బండిని లాగినా
గుర్రానికి దెబ్బలు తప్పవు
ఎంతో రుచికరమైన
పండ్లను ఇచ్చిన చెట్టుకి
రాళ్ల దెబ్బలు తప్పవు
అలాగే ఎంత గొప్పవాడిగా
ఎదిగినా కొందరి
విమర్శలు తప్పవు

శుభోదయం

కాంగ్రెస్ ఓ పాత ఫోన్..

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 : 'ఇండియా మొబైల్ కాంగ్రెస్'లో కాంగ్రెస్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు ప్రధాని నరేంద్రమోడీ. శుక్రవారం మొబైల్ కాంగ్రెస్ ఏడో ఎడిషన్‌ని ప్రారంభించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గురించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని 'పాత ఫోన్'గా అభివర్ణించారు. 2014లోనే ప్రజలు ఆ ఫోన్లను వదిలేసి దేశ గతని మార్చే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఆయన అన్నారు. 'కాలం చెల్లిన ఫోన్లలో పనిచేయని స్క్రీన్లపై ఎన్ని సార్లు స్వైప్ చేసి, ఎన్ని బటన్లు నొక్కిన ఫలితం ఉండదు. రిస్టార్ట్ చేసినా, బ్యాటరీ మార్చినా ప్రయోజం ఉందు. గత ప్రభుత్వంలో కూడా ఇలాంటి స్థితిలోనే ఉండేది' అని ప్రధాని మోడీ కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. 2014లోనే ప్రజలు కాలం చెల్లిన ఫఓన్లను వదిలేశారని, ఈ దేశానికి సేవ చేసేందుకు మాకు అవకాశం ఇచ్చారని, 2014 కేవలం ఒక తేదీ మాత్రమే కాదని, అదో పెను మార్పు అంటూ ప్రధాని వ్యాఖ్యానించారు. గతంలో 2జీ స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో ఏం జరిగిందో అని యూపీఏ హాయంలోని 2జీ కుంభకోణాన్ని ప్రస్తావించారు. మా హాయంలో 4జీని విస్తరించాం, కాని ఒక్క మచ్చకూడా పడలేదని కాంగ్రెస్ పార్టీని దుయ్యబట్టారు. 6జీ టెక్నాలజీలో భారత్ ప్రపంచానికి మార్గనిర్దేశంగా నిలుస్తుందని మోడీ అన్నారు. వేగవంతమైన 5జీ టెలిఫోన్ నెట్వర్క్ తీసుకొచ్చిన తర్వాత, ఇప్పుడు 6జీ వైపు అడుగులు వేస్తున్నామని దేశం సాధించిన విజయాలను ప్రధాని గుర్తు చేశారు. 5జీ అందుబాటులోకి వచ్చిన ఏడాదిలోపే దేశవ్యాప్తంగా నాలుగు లక్షల 5జీ బేస్ స్టేషన్లను ఏర్పాటు చేసుకోగలిగామని, బ్రాడ్ బ్యాండ్ వేగంలో గతంలో భారత్ 118వ ర్యాంకులో ఉంటే, ఇప్పుడు 43వ ర్యాంకుకు చేరుకున్నామని ఆయన వెల్లడించారు. భారత్‌లో గూగుల్ తన ఫిక్సెల్ ఫోన్లను తయారు చేయనున్నట్లు ప్రకటించిందని, శాంసంగ్ ఫోల్ 5, యాపిల్ ఫోన్ 15 ఇప్పటికే దేశంలో తయారవుతున్నాయని తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా మేడిన్ ఇండియా ఫోన్లు ఉపయోగిస్తున్నాయని అన్నారు.

రామ మందిరం సిద్ధం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 : అయోధ్యలో రామ మందిరం త్వరలో సిద్ధమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. ఆలయ నిర్మాణంలో హిందూ ఆధ్యాత్మిక నాయకుడు జగద్గురు రాంభద్రాచార్యుల సహకారాన్ని కొనియాడారు. మధ్యప్రదేశ్లోని చిత్రకూట్‌లోని జగద్గురు రాంభద్రాచార్య తులసి పీఠంలో జరిగిన బహిరంగ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, మన పురోగతి, గుర్తింపు కూడా అని అన్నారు. జనవరి 22న జరగనున్న రామ మందిర ప్రతిష్ఠాపన వేడుకకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం తనకు ఇచ్చిన ఆహ్వానాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. జగద్గురు రాంభద్రాచార్యుల జ్ఞానాన్ని ప్రశంసిస్తూ.. ఈ స్థాయి జ్ఞానం ఎప్పుడూ వ్యక్తిగతమైనది కాదు, ఈ జ్ఞానం జాతీయ సంపద అని ప్రధాని అన్నారు. తొమ్మిది మంది ముఖ్య రాయబారులలో ఒకరిగా స్వచ్ఛ భారత్ మిషన్లో ఆయన చేసిన కృషిని కూడా ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జగద్గురు రాంభద్రాచార్యులు రచించిన 'అష్టాధ్యాయి భాష్య', 'రామానందాచార్య చరితం', 'భగవాన్ శ్రీ కృష్ణకి రాష్ట్రలీల' అనే మూడు పుస్తకాలను ఆయన విడుదల చేశారు. పరిశుభ్రత, ఆరోగ్యం, క్లీన్ గంగ వంటి జాతీయ లక్ష్యాలు ఇప్పుడు సాకారమవుతున్నాయని ప్రధాని మోడీ అన్నారు. సంస్కృత భాష గురించి మాట్లాడుతూ, వెయ్యి సంవత్సరాల బానిసత్వ యుగంలో భారతదేశ సంస్కృతి, వారసత్వాన్ని నిర్మూలించడానికి ప్రయత్నాలు జరిగాయన్నారు. కొందరు వ్యక్తులు ముందుకు తీసుకెళ్లిన బానిస మనస్తత్వం వల్ల సంస్కృతం పట్ల శత్రుత్వ భావన ఏర్పడింది సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, ఇది మన పురోగతి, గుర్తింపు భాష కూడా అని ఆయన తన ప్రభుత్వాన్ని ఎత్తిచూపారు. దేశంలో సంస్కృతాన్ని ప్రోత్సహించేందుకు గత తొమ్మిదేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. చిత్రకూట్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుందని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. తులసి పీఠ్.. చిత్రకూట్లోని ఒక ముఖ్యమైన మత సామాజిక సేవా సంస్థ 1987లో జగద్గురు రామభద్రాచార్యచే స్థాపించబడింది. హిందూ మత సాహిత్యం ప్రముఖ ప్రచురణకర్తలలో ఒకటి. అంతకుముందు రోజు చిత్రకూట్‌కు చేరుకున్న తర్వాత, ప్రధాని మోడీ ప్రసిద్ధ రఘుబీర్ ఆలయంలో ప్రార్థనలు చేశారు. పారిశ్రామికవేత్త దివంగత అరవింద్ భాయ్ మఫత్లాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 : తెలంగాణ ఎన్నికలు సమీపించే కొద్ది రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. మాజీ ఎమ్మెల్యేలు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు సంతోష్ కుమార్, నేతి విద్యాసాగర్, ఆకుల లలిత, కపిలవాయి దిలీప్ కుమార్, మోత్కుపల్లి నర్సింహులు, నీలం మధు ముదిరాజ్.. ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి మల్లిఖార్జున ఖర్గే.. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పటాన్‌చెరు నుంచి బీఆర్ఎస్ తరపున టికెట్ ఆశించిన నీలం మధు.. అది దక్క కపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌కు షాకిస్తూ కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు.

అధికారికంగా కాంగ్రెస్‌లో చేరిన తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌ను గద్దె దింపేందుకే కాంగ్రెస్‌లో చేరానన్నారు. పదవులు తనకు ముఖ్యం కాదని.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందన్నారు. కుటుంబ పాలనను అంతం చేస్తా. కాంగ్రెస్ పార్టీ 70 సీట్లు గెలవబోతోంది అని రాజగోపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కాగా, తెలంగాణ మలివిడత అభ్యర్థుల జాబితా ప్రకటన నేపథ్యంగా సాగిన కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశం ముగిసింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన శుక్రవారం ఉదయం గంటన్నర పాటు సమావేశమైన సీఈసీ 53 స్థానాల అభ్యర్థుల జాబితాకు ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది. ఏ క్షణమైనా తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల రెండో జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది.

ఒక అభ్యర్థితో బీజేపీ రెండో జాబితా విడుదల!

హైదరాబాద్, అక్టోబర్ 27 (మనం న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రెండో జాబితాను విడుదల చేసింది. శుక్రవారం విడుదల చేసిన జాబితాలో ఒకే ఒక్క అభ్యర్థి పేరు ఉండడం గమనార్హం. మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కుమారుడు మిథున్ కుమార్ రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈ పేరుకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కూడా ఆమోద ముద్ర వేసింది. అతి త్వరలోనే పూర్తిస్థాయి జాబితాను విడుదల చేసేందుకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ కసరత్తు చేస్తోంది. అక్టోబర్ 22న 52 మందితో కూడిన తొలి జాబితాను బీజేపీ విడుదల చేసిన విషయం తెలిసిందే. హుజూరాబాద్, గజ్వేల్ నుంచి ఈటల రాజేందర్ పోటీ చేస్తారని ప్రకటించింది. కరీంనగర్ నుంచి బీజేపీ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బరిలోకి దిగనున్నారు. తొలి జాబితాలో 12 మంది మహిళలకు అవకాశం ఇచ్చిన బీజేపీ.. ముగ్గురు ఎంపీలను బరిలోకి దింపింది. బీసీలు-16, ఎస్సీలు-8, ఎస్టీలు-6, ఓసీలు-10 మందికి స్థానాలు కేటాయించింది.

రెండో జాబితా: మహబూబ్‌నగర్ - ఏపీ మిథున్ రెడ్డి

ఆలోచించి ఓటెయ్యాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల బాగు కోసం.. కులం, మతం లేకుండా సర్వజనుల సంక్షేమం కోసం ఎవరు పని చేశారో వారిని గెలిపిస్తేనే ప్రజలు గెలుస్తరు తప్పా.. డబ్బు కట్టల అహంకారంతో వచ్చేవాళ్లకు, పిచ్చి రాజకీయాలతో వచ్చేవాళ్లకో.. మాటలు మార్చేవారికో.. పూటపూటకో పార్టీలు మారేవారికి అవకాశం ఇస్తే.. వాళ్లు గెలస్తురు తప్పా ప్రజలు ఓడిపోతారన్నారు. ఎన్నికల్లో క్వాలిటీ రావాలి. ప్రజాస్వామ్యంలో నీతి, నిజాయితీకి పట్టంక ట్టే పరిస్థితి రావాలి. అప్పుడు ప్రజలకు వాస్తవమైన సేవ, లాభం జరుగుతుందన్నారు. తెలంగాణలో పెన్షన్లు గతంలో 200రూపాయలు ఉండేది. మనం మొదట వెయ్యి, తర్వాత రూ.2వేలు చేసుకున్నాం. మొన్న ప్రకటించుకున్నాం. ఈ దఫా గెలిపించిన తర్వాత రూ.3వేలకు పెంచు కొని.. రూ.5వేలకు ఇస్తామని ప్రకటించారు. ఎన్నికల కోసం అగాధం జగన్నాథం హామీలు ఇవ్వడం లేదని, తెలంగాణ సంపద పెరిగితే ఆర్థికంగా బలోపేతం అయితే అదిప్రజలకే పంచాలనే విధానంతో ముందుకెళ్తున్నామన్నారు.

రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం...

రైతుబంధు అనే పదాన్ని పుట్టించిందే కేసీఆర్. అంతకు ముందు రైతులను పట్టించుకున్నోడు లేడు. రైతు సచ్చినా.. బతికినా అవస్థలను పట్టించుకున్న వారు లేరని కేసీఆర్ విమర్శించారు. కో ఆపరేటివ్ లోన్ కట్టలేదనో.. ఇంకో లోన్ కట్టలేదనో.. దర్వాజలు తీసుకుపోయారు తప్పా.. రైతులకు ఏ ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదన్నారు. ఇవాళ రైతు సంక్షేమం కోసం పట్టుదలతో నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

పొంగులేటిపై ధ్వజం

ఈ జిల్లాలో ఒకరిద్దరు ఇద్దరు బహురూపుల నాయకులు ఉన్నారు. వాళ్లకు డబ్బు అహంకారం ఉంది. డబ్బుతో మేం ఎవరినైనా కొనుగోలు చేయగలం. ఏదైనా చేయగలం అని అహంకారంతో మాట్లాడుతున్నారు. ఆ నాయకులు ఎవరు? పాలేరులో నిలబడాలని ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ వాకిలి కూడా తొక్కనివ్వమని మాట్లాడుతున్నారు. మీరందరు అనుకుంటే దుమ్ములెవ్వదా? అంటూ మాజీ ఎంపీ పొంగులేటి పేరెత్తకుండానే విమర్శలు గుప్పించారు. నాలుగు పైరవీలు, కాంట్రాక్టులతో సంపాదించి.. డబ్బు మదంతో ప్రజలనే కొంటం.. ప్రజాస్వామ్యానే కొంటం అనే అహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నారు. ఇది రాజకీయమా? దీన్ని రాజకీయం అనుకోవచ్చునా? ఇవాళ కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి.. మీ ఓట్లు తీసుకొని ఏమారిస్తే.. అదే చేయిపెట్టి కడుపులోని పేగులు లాగుతరు. ఆ మాట మరిచిపోతే దెబ్బతింటాం.. ఎటుకాకుండా పోతాం జాగ్రత్త అని పేర్కొన్నారు.

ఓడిపోయి మూలన కూచుంటే...

2014 ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోయి మూలన కూర్చుకంటే పిలిచి మంత్రిపదవి ఇచ్చిన. ఎంఎల్‌సి చేసిన. పాలేరు ఉపఎన్నికల్లో గెలిపించాం. ఐదేండ్లు జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే పార్టీకి తుమ్మల చేసింది సున్న. ఖమ్మం జిల్లాలో కూడా ఒక్క సీటు రాకుండా చేశారంటూ విమర్శించారు. ఎవరు ఎవరికి ద్రోహం చేశారో, నష్టం చేశారో ఆలోచించండి. తుమ్మలకు బిఆర్ఎస్ అన్యాయం చేసిందా, లేక బిఆర్ఎస్‌కు తుమ్మల అన్యాయం చేశారా న్యాయం చెప్పాల్సింది మీరే. ఈ చరిత్ర అంతా మీ కండ్ల ముందు జరిగి ఉంది. ఇవన్నీ మరిచిపోలేం. ఇవాళ నోరు ఉందని అడ్డగోలుగా మాట్లాడితే రాజకీయం కాదు. అరాచకాలన్ని తిప్పికొట్టాలి అని పిలుపునిచ్చారు.

కందాళను గెలిపిస్తే దళితబంధు ఇస్తాం...

పాలేరులో బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గంలో దళితబంధు పథకాన్ని అమలు చేసే బాధ్యత నాది అని కేసీఆర్ హామీ ఇచ్చారు. హుజురాబాద్‌లో ఎలాఅమలు చేశామో పాలేరులోనూ అలాగే చేస్తామన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలన్నీ అమలు చేస్తామన్నారు. రేషన్ కార్డులబ్దిదారులకు సన్నం బియ్యం అందిస్తామన్నారు. ప్రజలు ఆలోచించి పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ సభలో తొలుత కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాలేరులో ఓటు అడిగే అర్హత తనకే ఉందన్నారు. ఈ సభలో రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, పలువురు ఎంఎల్‌ఏలు పాల్గొన్నారు. కేసీఆర్ తన ప్రసంగంలో వైరా ఎంఎల్‌ఏ రాములు నాయక్ పేరు ప్రస్తావించకపోవడం గమనార్హం.

రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధి చెప్పాలి

మహబూబాబాద్, అక్టోబర్ 27 (మనం ప్రతినిధి): రైతుబంధు వద్దనోళ్లకు బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఎంతోమంది నాయకులు పోరాటాలు చేశారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం కోసం మీరందరూ కూడా అద్భుతంగా ఉద్యమం చేశారన్నారు. మనందరం కలిసి పోరాటం చేసాం. కాంగ్రెస్ ఎన్ని సార్లు మోసం చేసినా పట్టు వదలకుండా పోరాడితే తెలంగాణ వచ్చిందన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీలను, ఇతర విద్యా సంస్థలన్నీ ప్రారంభం చేసుకున్నామన్నారు. ఇది ఒక గిరిజన ప్రాంతం కాబట్టి ఇక్కడ కలెక్టర్ ఉండాలి, ఇక్కడ ఎస్పి ఉండాలని కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. యన్నవరం కాలువ చూస్తుంటే ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఎన్నికలలో ప్రజలు గెలవాలన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ రైతుబంధు వద్దంటుందన్నారు. భారతదేశంలో ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24 గంటలు లేదని, తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు అందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రమంతా పాడిపంటలతో సస్యశ్యామలంగా వర్ధిల్లుతుందన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు నిధులు ఇవ్వడంతో మున్సిపల్ చైర్మన్ పనుల నిర్మాణాలు చేపట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పే వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. మూడోసారి మహబూబాబాద్ ఎమ్మెల్యేగా బానోత్ శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహబూబాబాద్‌కు పరిశ్రమలు తీసుకురావాలని శంకర్‌నాయక్ కోరారని, అవి తప్పకుండా నిర్వహించుకుందామన్నారు. ఇండస్ట్రియల్ హబ్‌గా మానుకోటను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను ఏ ప్రభుత్వం ఆపదు

జైపూర్, అక్టోబర్ 27 : రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఐదు హామీలను ప్రకటించారు. ఇందులో మొదటి సంవత్సరం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఉచిత ల్యాప్టాప్లు, టాబ్లెట్లు, చట్టం ద్వారా పాత పెన్షన్ స్కీమ్ అమలు, ఏదైనా సమయంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే నష్టాలకు రూ.15 లక్షల బీమా కవర్ వంటి హామీలు ఉన్నాయి. రాజస్థాన్ అసెంబ్లీలోని మొత్తం 200 స్థానాలకు నవంబర్ 25న పోలింగ్, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ జైపూర్‌లో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ.. రాష్ట్ర ప్రజలకు ఐదు హామీలను ప్రకటించారు. నవంబర్ 25 ఎన్నికల్లో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే తమ ప్రభుత్వం ప్రతిపాదించిన హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆవు పేడను కిలో రూ.2 చొప్పున కొనుగోలు చేస్తుందని తెలిపారు. నిన్న నేను ఐదు హామీలను ప్రకటించాలని సూచించాను. చర్చించిన తర్వాత హామీలు ఇవ్వాలి. కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే పాత పెన్షన్ స్కీమ్‌ను నిర్ధారించడానికి మేము చట్టం చేస్తాము, తద్వారా భవిష్యత్తులో ఏ ప్రభుత్వం ఓపీఎస్‌ను ఆపదు అని అశోక్ గెహ్లోట్ చెప్పారు.

తమ ప్రభుత్వం 1 కోటి మంది మహిళలకు మూడేళ్ల పాటు కాంప్లిమెంటరీ ఇంటర్నెట్ సర్వీస్తో కూడిన స్మార్ట్‌ఫోన్లను కూడా అందజేస్తుందని అశోక్ గెహ్లోట్ తెలిపారు. అశోక్ గెహ్లోట్ ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మీడియం విద్య హామీని ప్రకటించారు. 1.05 కోట్ల కుటుంబాలకు రూ.500 చొప్పున వంట గ్యాస్ సిలిండర్లు, కుటుంబానికి చెందిన మహిళకు వాయిదాల పద్ధతిలో రూ.10,000 వార్షిక గౌరవ వేతనంతో సహా రెండు హామీలు అదనంగా ఉన్నాయి. బుధవారం జుంజునులో ప్రియాంక గాంధీ వాద్రా బహిరంగ ర్యాలీలో అశోక్ గెహ్లోట్ ఈ రెండు పథకాలను ఇప్పటికే ప్రకటించారు. రైతుల రుణాలను మాఫీ చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని సకాలంలో నెరవేర్చామని రాజస్థాన్ ముఖ్యమంత్రి అన్నారు. 'మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చండి' అని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. గత సారి రాహుల్ గాంధీ ఏడు రోజుల్లో (రైతుల) రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీని సకాలంలో నెరవేర్చారని ఆయన విలేకరుల సమావేశంలో అన్నారు.

అయితే, రాజస్థాన్ కాంగ్రెస్ చీఫ్ గోవింద్ సింగ్ దోతస్రాపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడుల గురించి మాట్లాడుతూ, ఆయన కేంద్రానికి వ్యతిరేకంగా చాలా గట్టిగా మాట్లాడుతున్నందున దోతస్రాను ఏజెన్సీ లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. దేశంలో కుక్కల కంటే ఎక్కువగా ఈడీ తిరుగుతోందని ఆయన అన్నారు. ఇంతకంటే పెద్ద దౌర్భాగ్యం ఏముంటుందన్నారు అశోక్ గెహ్లోట్.

పీఓకేలో ప్రజల్ని పాకిస్తాన్ జంతువుల్లా చూస్తోంది

యూకే, అక్టోబర్ 27 : జమ్ము కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్‌కు సంబంధమే లేదని, పాక్ చట్టబద్ధమైన పార్టీనే కాదని పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)కి చెందిన రాజకీయ కార్యకర్త, ప్రొఫెసర్ సజ్జాద్ రజా అన్నారు. బ్రిటన్ పార్లమెంట్‌లో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పీఓకేలో ప్రజల్ని పాకిస్తాన్ జంతువుల్లా చూస్తోందని, జమ్ము కాశ్మీర్ ప్రజలకు సౌకర్యాలను పొందే హక్కు ఉందని ఆయన అన్నారు. కొంతమంది బ్రిటీష్ ఎంపీలతో సహా పలువురు వక్తలు ఆర్టికల్ 370 తర్వాత కాశ్మీరీ పండిట్ల పోరాటాలు, జమ్ము కాశ్మీర్ పురోగతిపై చర్చించారు. 1947 అక్టోబర్ 26న జమ్ము కాశ్మీర్ భారత్ లో చేరి 76 ఏళ్లు అయిన సందర్భంగా జమ్ము కాశ్మీర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని జరిపారు. జమ్ము కాశ్మీర్ పై పాకిస్తాన్ కి హక్కు లేదని సజ్జాద్ రజా స్పష్టం చేశారు. రజా పీఓకేలో నేషన్ ఈక్వాలిటీ పార్టీకి చెందిన వారు. జమ్ము కాశ్మీర్ వివాదంలో రెండు పార్టీలు మాత్రమే ఉన్నాయని, ఒకటి భారత్ కాగా.. రెండోడి జమ్ము కాశ్మీర్ అని ఆయన అన్నారు. 1947లో బ్రిటీష్ ప్రభుత్వం చేసిన తప్పులకు పాకిస్తాన్ ఆక్రమిత జమ్ము కాశ్మీర్(పీఓజేకే)లో ప్రజలు ఇప్పటికి ఇబ్బందులు పడుతున్నారని, ఎలాంటి హక్కులు లేకుండా బతకాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సజ్జాద్ రజా మాట్లాడుతూ.. నేను నా చేతిలో తుపాకీలతో ఈ గదిలోకి ప్రవేశిస్తే నన్ను తరిమేయాలని భావిస్తారు, చట్టబద్ధ పార్టీగా గుర్తిస్తారా..? అంటూ పాకిస్తాన్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. మన ప్రాథమిక హక్కుల కోసం పాకిస్తాన్‌ను ఎదురించాలి, మనల్ని జంతు వులుగా చూడకూడదని, మనం కూడా మనుషులమే అని, శాంతి యుతంగా జీవించడానికి, ఆధునిక సౌకర్యాలను ఆస్వాదించడానిక మాకు అన్ని హక్కులు ఉన్నాయని, జమ్ము కాశ్మీర్ ,లడఖ్ లోని ప్రజలు జీవితాన్ని ఆనందిస్తున్నారని సజ్జాద్ రజా అన్నారు. భారత్ -పాక్ విభజన సమయంలో హిందువులు, సిక్కులపై జరిగిన దురాగ తాలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమాన్ని బ్రిటిష్ ఎంపీ బాబ్ బ్లాక్మన్ ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్ము కాశ్మీర్ లోని పురోగతిని ఎంపీ థెరిసా విలియర్స్ ప్రశంసించారు. సీమాంత ఉగ్రవాదాన్ని ప్రోత్సహించొద్దని బాబ్ బ్లాక్మన్ పాకిస్తాన్ కి హితవు పలికారు. కాశ్మీర్ పండిట్ల సమస్యకు రాజకీయ సంకల్పం లేకపోవడం గురించి గౌతమ్ సేన్ మాట్లాడారు. ఓటు బ్యాంకు రాజకీయాలే ఇందుకు కారణమని ఆరోపించారు.

అబద్దాన్ని అందంగా చెప్పేవాడే కేసీఆర్..

(మొదటిపేజీ తరువాయి)

మార్పులు తీసుకొస్తుంది అని బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. కోరుట్లలో బీజేపీ గెలుపు తెలంగాణ రాజకీయాలకు ఆదర్శంగా నిలవబోతుందని ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. ఈ కోరుట్ల నియోజకవర్గంలో డబ్బులు పంచకుండా భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుంది అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింత్ పేర్కొన్నారు. అబద్దాన్ని అందంగా చెప్పేవాడే కేసిఆర్.. ఈవీఎంలలో రోడ్డు రోలర్, కారు గుర్తులను గుర్తించేందుకే కంటి వెలుగు తీసుకువచ్చాడు సీఎం కేసిఆర్ అని ఆయన చురకలు అంటించారు. తెలంగాణలో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, నిజామాబాద్ జిల్లాలో అన్నీ స్థానాల్లో తామే గెలుస్తున్నామని ఎమ్మెల్సీ కవితకు ఎంపీ అర్వింద్ విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో స్వతహాగా గెలవలేని కవిత.. ఇతరులను ఎలా గెలిపిస్తుందని ఆయన అడిగారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని బీజేపీ ఎంపీ జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కవిత, కేటీఆర్ వల్లే బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక పెరిగిందని ఆయన ధ్వజమెత్తారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కోరుట్లలోనూ కవిత ప్రచారం చేయాలని అప్పుడే ఇంకా ఎక్కుగా మెజార్టీతో నేను గెలుస్తాను అని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.

కులం, మతం కాదు గుణం చూసి ఓటెయ్యండి..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమానికి భారీ సంఖ్యలో యువకులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.. అదే సోషల్ మీడియాలో సమాధానాలు చెప్పండి.. గతంలో సిరిసిల్లకు ఇప్పటి సిరిసిల్లకు తేడాను సోషల్ మీడియాలో ప్రచారం చేయండి.. సిరిసిల్ల ఒకప్పుడు ఉరిసిల్లగా ఉండే.. కానీ, ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో తెల పండి అని ఆయన అన్నారు. నేతన్న ఆత్మహత్య వద్దంటూ రాతలు సిరిసిల్ల గోడలపై ఉండేవి.. సిరిసిల్లలో ఇన్ని విద్యాసంస్థలు వస్తాయని కలలో కూడా ఎవరూ అనుకోలేదు.. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు అందరు సిరిసిల్ల, గజ్వేల్‌లోనే అభివృద్ధి అంటుంటే, సిరిసిల్ల నాయకులు మాత్రం సిరిసిల్లలో అభివృద్ధి ఏం లేదని అంటున్నారు అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ న్యాయకత్వం మానేరును సజీవ ధారగా మార్చింది అని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిరిసిల్లలో వర్కర్ టు ఓనర్ పథకాన్ని తీసుకొస్తున్నాం.. సంక్షేమం అభివృద్ధి అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాదిస్తున్నాం.. కాంగ్రెస్- బీజేపీ వాళ్ళకు

దీవించండి... సేవచేస్తా

- ఒక్క అవకాశం ఇవ్వండి... మీ కష్టాల్లో తోడుంటా
- గెలిపించే బాధ్యత మీది... అభివృద్ధి చేసే బాధ్యత నాది
- నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే ధ్యేయం
- పల్లాకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు, పార్టీ శ్రేణులు

కొమురవెల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): కొమురవెల్లి మండల ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తానని, ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ కష్టాల్లో తోడుంటానని, గెలిపించే బాధ్యత మీది... అభివృద్ధి చేసే బాధ్యత నాది... ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం పని చేస్తానని ఎమ్మెల్సీ, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రసూలాబాద్, ఐనాపూర్, తపాస్‌పల్లి, గురువన్నపేట గ్రామాల్లో పర్యటన చేపట్టారు. బిఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన పల్లాకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పల్లా ప్రతి ఒక్కరిని పేరుపేరున ఆప్యాయంగా పలకరించారు. ఇంటింటికి తిరుగుతూ ఆయన ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. ప్రజలు ఏది కోరుకుంటే అది చేస్తానన్నారు. ప్రజల అండదండలు, ప్రోత్సాహంతోనే జనగామ నియోజకవర్గానికి పని చేసే అదృ

స్టం కేసీఆర్ ఇచ్చారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల కోసం శ్రమిస్తానన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల ద్వారా పని చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు అభిమానులు జై కేసీఆర్, జై పల్లా అంటూ నినాదాలు చేశారు.

– మేనిఫెస్టో చూసి ప్రతిపక్షాలకు దిమ్మ తిరుగుతుంది

రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ, మిషన భగీరథ వంటి ఎన్నో పథకాలతో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను చూసి ప్రతిపక్షాలకు దిమ్మ తిరుగుతుందని, ఏం చేయాలో పాలుపోక ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా అన్నారు. కాంగ్రెస్ అధికారమిస్తే వ్యవసాయానికి 3 గంటలే కరెంటు దిక్కవుతుందని, గత్వంలో రైతులకు మాత్రమే రూ. 5 లక్షల బీమా కల్పించగా ఇప్పుడు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేసీఆర్ ప్రతి ఇంటికి బీమాతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కేసీఆర్ కావాలా. పూటకో సీఎం మారే కాంగ్రెస్ కావాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు.

– నన్ను ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని, అభివృద్ధి చేసి చూపిస్తాను.. ఓటర్లే తన దేవుళ్లని, తాను పూజారిగా సేవలు చేసుకుంటాన్నారు. ఒక పక్క ప్రజా సంక్షేమం, మరో పక్క అభివృద్ధి రెండు కళ్లలా భావించి ముందుకు సాగుతానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతమన్నారు. మూడవసారి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో 90 లక్షల మందికి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నిరుపేద మహిళలకు నెలకు రూ.3 వేలు పింఛన్, రూ. 400లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. కావున ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రసూలాబాద్ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఐనాపూర్ గ్రామస్తులు మెరుగు కృష్ణ గౌడ్, వైస్ ఎంపిపి కయిత రాజేందర్‌రెడ్డి, తపాస్‌పల్లి గ్రామస్తులు, గురువన్నపేట గ్రామస్తులు బుడిగె గురవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- తహసీల్దార్‌కు నాయకుల వినతి

చేర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్): వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చేర్యాల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జోగిని పల్లి రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ హాజరై మాట్లాడారు. రైతులు వరి చేఓసి వడ్లను ఐకేపి, పిఎసిఎస్ వ్యవసాయ మార్కెట్ యార్డు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పది రోజులు గడుస్తున్నా నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, బార్దాన్, జల్లెడ మిషన లారీల వంటి కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కత్తుల భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, సిద్ధిరాం భద్రయ్య, ఏషబోయిన కవిత, మహదేవులు, ఎల్లయ్య, లచ్చవ్వ, రజిత, మల్లేశం, సురేందర్, కనకయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో 200 నామినేషన్‌లు వేస్తాం

- అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రఘురామారెడ్డి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక తెలంగాణ ఉద్యమకారులకు ఐక్యవేదిక తెలంగాణ దళిత సంఘాల జేఏసితో కలిసి వచ్చే ప్రజా సంఘాలతో కలిసి సిద్దిపేట నియోజకవర్గంలో రెండు వందల నామినేషన్‌లు వేసి హరీష్‌రావుకు బుద్ధి చెప్తామని అమరవీరుల కుటుంబాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రఘురామారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోరాటాలకు బదులుగా కపట నాటకం ఆడి పెట్రోల్ పోసుకున్న వ్యక్తికి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. 1386 మంది తెలంగాణ అమరవీరుల చావులకు కారణం హరీష్‌రావేనని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులకు నేనున్నా అని ఉద్యమాలు చేయించి, నేడు ఆ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించడానికి కూడా సమయం లేదా అని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబానికి బుద్ధి చెప్పడానికి తెలంగాణను రక్షించుకోవడానికి తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ దళిత బిడ్డలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో నిజమైన తెలంగాణ అమరవీరులకు, 1386 మంది చావులకు కారణమైన హరీష్‌రావుకు మధ్య జరుగుతున్న పోటీయే ఈ ఎన్నిక అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు మమత, సునీత, లక్ష్మమ్మ, ప్రేమలత, లింగమ్మ పాల్గొన్నారు.

హలో మాదిగ ఛలో ఇందిరా పార్కు కరపత్రం ఆవిష్కరణ

తొగుట, అక్టోబర్ 27, (మనం న్యూస్): తొగుట మండల కేంద్రంలో హలో మాదిగ ఛలో ఇందిరా పార్కు మాదిగల యుద్ధభేరి నవంబర్ 5న జరిగే సభ కరపత్రం ఆవిష్కరణ శుక్రవారం తొగుటలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయపరమైన వాటాకై రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని, ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే డప్పు చెప్పు వృత్తిదారులకు రూ. 4 వేల పెన్షన్ ప్రకటించాలన్నారు. పదేళ్లో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించాలని, రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక ఇతర ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. హైదరాబాద్ జిల్లాకు భాగమతి జిల్లాగా నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ సిద్దిని రాజమల్లయ్య మాదిగ, జిల్లా గౌరవ అధ్యక్షులు బొంబాయి వెంకన్న, సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల కృష్ణ, తొగుట మండల అధ్యక్షులు లింగాల మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు లింగాల స్వామి, కాసర్ల నర్సింలు, చందాపూర్ బాల్‌నర్సు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం

- జెడ్పిటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి

నంగునూరు, అక్టోబర్ 27, (మనం న్యూస్): ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జెడ్పిటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బద్దిపడిగ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రైతుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. బిఆర్ఎస్ రైతుల కోసం పాటుపడుతుంటే కాంగ్రెస్ పార్టీ వాటిని రైతులకు అందకుండా ఆపాలని చూస్తుందన్నారు. ఆరు నూరైనా రాబోయేది తెరాస ప్రభుత్వమే అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఏం చేసిందో చెప్పాలన్నారు. తెరాస ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు మాత్రమే అవసరమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలు వచ్చినపుడు బీజేపి, కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో తిరుగుతారని, ఎన్నికల తర్వాత బీజేపి, కాంగ్రెస్ నాయకులు పత్తా లేకుండా పోతారన్నారు. జరగబోయేఎన్నికల్లో మంత్రి హరీష్‌రావు లక్షా యాభై వేళ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రావుల సారయ్య, తెరాస మండల పార్టీ అధ్యక్షులు అనగాని లింగం గౌడ్, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, రామచంద్రారెడ్డి, సంగు పురేందర్, వేముల వెంకట్‌రెడ్డి, పిఎపిఎస్ ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సిరికొండ మణిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కొత్త బిచ్చగాళ్లు వస్తున్నారు... జాగ్రత్త

- కొలువులు లేకపోయినా క్వాటర్ సీసాలు దొరుకుతాయి
- మోసపోయి గోసపడకండి
- బీజేపితోనే అభివృద్ధికి అందలం
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దౌల్తాబాద్, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక ఎమ్మెల్యే, బీజేపి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు ఓటర్లను కోరారు. శుక్రవారం రోజున దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి, లింగాయిపల్లి తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్ల సమయంలోనే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లను కోరారు. ఒక తండాలో పుట్టి పెరిగిన మహిళను దేశ రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపికే దక్కిందని, మన పిల్లలకు కూడా కొలువులు రావాలంటే బీజేపి కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కరోనా సమయంలో పేద ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. లింగాయపల్లి తండాలో సేవాలాల్ మహరాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తండా మహిళలు గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధం చేసి దుబ్బాక ప్రజలు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ప్రతి గ్రామానికి డబుల్ బెడ్‌రూమ్ రావాలంటే పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాళ్లు వచ్చినట్టు వచ్చి ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇంత వరకు రుణమాఫీ జాడలేకుండా పోయిందని మండిపడ్డారు. బిసిబంధు, దళితబంధు ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం కొలువులు లేవు కానీ గ్రామాల్లో మద్యం మాత్రం ఏరులై పారిస్తుందన్నారు. ఉదయం కిరాణ కొట్టులో పేస్ట్ మాత్రం దొరకదు కానీ క్వాటర్ సీసా మాత్రం దొరుకుతుందని ఆయన మండిపడ్డారు. అనంతరం దీపాయంపల్లిలో నూతనంగా ప్రతిష్ఠిస్తున్న పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీది స్వామి, బొల్లం స్వామి, సర్పంచ్‌లు దేవి యాదగిరి, సురేందర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, కుమ్మరి నర్సింలు, ప్రసాద్‌రావు, రంజిత్, నరసింహారెడ్డి, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌ది ఆడలేక మద్దెల తప్పలా ఉంది

- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి

బెజ్జంకి, అక్టోబర్ 27, (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వానికి పథకాలను అమలు చేసే పరిస్థితి లేక కాంగ్రెస్‌పై విమర్శలు కురిపిస్తుందని, బిఆర్ఎస్ ఆడలేక మద్దెల తప్పులా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొనసాగింపు పథకాలైన రైతుబందు, రుణమాఫీ, పింఛన్లు, దళితబంధు, గృహలక్ష్మి, బిసి సహాయం వంటి అన్ని నవంబర్ 2వ తేదీ లోపు ప్రజలకు ఇవ్వాలని కాంగ్రెస్ ఫిర్యాదులో పేర్కొందన్నారు. కేవలం ప్రొసీడింగ్‌లు చూపి ప్రజలను మభ్యపెట్టడం సరి కాదన్నారు. దమ్ముంటే నవంబర్ 2లోపు ఇచ్చినట్లయితే మీరు మోసం చేయలేదని ఒప్పుకుంటామని, లేనిపక్షంలో మోసగాళ్లుగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్‌ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే ఈసి, ప్రభుత్వ యంత్రాంగం చూసీ చూడనట్లు ఉండడం శోచనీయమన్నారు. ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సంక్షేమాన్ని సాగదీస్తూ ఇవ్వడానికి చేతకాక మీ తప్పును కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్నారన్నారు. సంక్షేమానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని, ఏ పథకమైనా అందరికీ సమానంగా ఇచ్చింది కానీ బిఆర్ఎస్ మాదిరిగా బంధువులకు, కమీషన్‌ల కోసం ఆశపడలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనగాం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏడుపాయల ఆలయం మూసివేత

పాపన్నపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత దేవస్థానం శనివారం రోజున చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు ఆలయం మూసివేయబడుతుందని దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డిలు ఒక ప్రకటనలో వెల్లడించారు. తిరిగి ఆదివారం ఆలయ సంప్రోక్షణ, అమ్మవారి అభిషేకం అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు వారు వెల్లడించారు. భక్తులు సహకరించాలని వారు కోరారు.

తప్పుడు పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు తప్పవు

- సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత

సిద్దిపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్ ప్రతినిధి): ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియాలో విద్వేష పూరిత, తప్పుడు పోస్టులు పెడితే సదరు వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ యువత భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని, సోషల్ మీడియాలో అన వసరమైన పోస్టులు పెట్టి ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని, వారు ఇబ్బంది పడవద్దని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలు, పోస్ట్ చేయ వద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత వివరాల గురించి అనవసర పోస్టులు, కామెంట్‌లు చేయరాదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యహరించడం జరుగుతుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసే టప్పుడు జాగ్రత్తతో అప్రమత్తంగా వ్యవహరించాలని, లేదంటే పర్య వసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. విద్వేషకర పోస్టులు చేసినా, షేర్ చేసినా వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీస్ కమీషనర్ కంట్రోల్ రూమ్ వాట్సప్ నెంబర్ 87126 67100కు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు

దౌల్తాబాద్, అక్టోబర్ 27, (మనం న్యూస్): నేడు దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో దౌల్తాబాద్, రాయపోల్, నార్సింగి, చేగుంట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారన్నారు. కావున ఉదయం 10 గంటల వరకు మండల నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, బిసి సెల్ అధ్యక్షులతోపాటు అన్ని విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, భద్రయ్య, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు బండర్‌లాలుతోపాటు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి మండల కో ఆప్షన్ సభ్యులు రాజీనామా

పాపన్నపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్): పాపన్నపేట బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. పాపన్నపేట మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ గౌస్ పాషా మండల కేంద్రంలోని దుర్గమ్మ గైని వద్ద శుక్రవారం రాజీనామా ప్రకటించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2008 నుండి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న తనకు ప్రభుత్వం నుండి కానీ, ఎమ్మెల్యే నుండి గానీ ఎలాంటి సహకారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న తోటి మైనార్టీ సోదరులకు తానేమీ చేయలేకపోయానని, అందుకే బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నానన్నారు. కాగా ఏ పార్టీలో చేరుతారన్నది వెల్లడించలేదు. ఆయనతోపాటు బిఆర్ఎస్ సీనియర్‌నాయకులు పోతేదార్, ఉమా మహేశ్వర్, ఖుర్షీద్, మన్సూర్, హఫీజ్, అఫ్జల్, తాజ్, నగేష్‌లు రాజీనామా చేశారు.

కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

- రేపు ఉదయం ఎనిమిది గంటలకు భద్రకాళి దేవాలయం వద్దకు కుటుంబ సభ్యులతో వస్తా
- వినయ్ భాస్కర్ కూడా కుటుంబ సభ్యులతో వచ్చి ప్రమాణం చేయాలి
- నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, అక్టోబర్ 27, (మనం న్యూస్) : 37 సంవత్సరాల రాజకీయ జీవితంలో మొదటిసారి అవకాశం రాబోతుంది ఏనాడు ఒక్క తప్పు చేయలేదు అవకాశం వస్తుందంటే నిజస్వరూపాలు బయటపడుతున్నాయన్నారు నాయిని రాజేందర్ రెడ్డి. తనపై వచ్చిన ఆరోపణలపై మాట్లాడుతూ రాజకీయాల మీద విరక్తి చెందేలా కుట్రలు చేస్తున్నారు వినయ్ భాస్కర్ ఎన్ని కేసులు మోపిన నిలదొక్కుకున్న రాజేందర్ రెడ్డి అమ్ముడు పోతాడు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా రేపు ఉదయం ఎనిమిది గంటలకు భద్రకాళి దేవాలయం వద్దకు కుటుంబ సభ్యులతో వస్తా వినయ్ భాస్కర్ కూడా కుటుంబ సభ్యులతో వచ్చి ప్రమాణం చేయాలి డబ్బులు తీసుకున్నట్లు, ఇతర పార్టీలకు అమ్ముడుపోయానని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా నువ్వు మగాడివి అయితే నిరూపించు లేకుంటే నువ్వు ఎన్ని కబ్జాలు చేసావో నేను నిరూపిస్తా మనిషి పుట్టుక పుడితే అక్కడికి వచ్చి నిరూపించాలి నాపై మర్డర్ కేసు పెట్టి నన్ను, నా కుటుంబాన్ని రెండు నెలలు చాలా ఇబ్బందులు పెట్టారు, ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు 2014లోనే చెడ్డి గ్యాంగ్ తరహాలో రాష్ట్రానికి వచ్చారు, మా దాంట్లో కొంతమంది దుర్మార్గులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు, మళ్లీ అమ్ముడు పోతాడు అంటూ సెల్ ఫోన్‌లో మా వాళ్లే కొంతమంది సందేశాలు పంపిస్తున్నారు స్లం ఏరియాలను ఎంచుకొని 2, 3 వేలు పంచి గెలుద్దాం అనుకుంటున్నారు మేధావులు కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నా ఆస్తులను మీ ముందు ఉంచుతాను, నా డాక్యుమెంట్లు అన్నీ మీ ముందు ఉంచుతాను యూనివర్సిటీ గేట్ ఎదుట చెప్పులదండ కట్టి కూర్చుంటాయూనివర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థులతో చర్చించి ఎవరు కబ్జా చేశారు అక్కడే తేల్చుకుందాం నాపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తా గత ఎన్నికల్లో రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్చులకోసం కొంత ఇచ్చారు, రాఘవరెడ్డి 30 సంవత్సరాల నుంచి నాకు పరిచయం రెండు చేతులు జోడించి అడిగా నాకు సహకరించమని ఆయన కూడా ఎవరికి టికెట్ వచ్చిన గెలిపించుకుంటాం అని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపీసీసి ఎస్సి డిపార్ట్మెంట్ కో ఆర్డినేటర్ ఎంపి ఆనంద్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఐఎన్‌టియుసి చైర్మన్ కూర వెంకట్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ డాక్టర్ పి రామకష్ణ, జిల్లా ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా డాక్టర్ల సెల్ అధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్, మున్నీసా బేగం, పులి రాజు, బొంత సారంగం, ఎర్ర మహేందర్, ఇప్ప శ్రీకాంత్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, అంబెడ్కర్ రాజు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నుండి బిజెపి పార్టీలో చేరిన యువకులు

వర్ధన్నపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్) : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అధికార పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. వర్ధన్నపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుమారు 100 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగి గడ్డలో బిఆర్ఎస్ నాయకులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో వడ్డెర కాలనీకి చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కొండేటి శ్రీధర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, బన్న ప్రభాకర్, గాడిపెల్లి రాజేశ్వరరావు, మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి, అధ్యక్షులు చిటూరి రాజు తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రైతులే బుద్ధి చెప్పుతారు

- జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

లింగాలఘనపూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్) : వచ్చే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి రైతులే సరైన బుద్ధి చెప్పుతారని స్థానిక జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని వడ్డీచర్ల, పటేల్ గూడెం, చిటూర్ గ్రామాల్లో భారాస రాష్ట్ర యువ నాయకుడు, జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఉచిత కరెంట్, సబ్సిడీ ఎరువులు, రైతు బంధు, రైతు భీమా, ఐకేపీ వడ్లు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల హృదయంలో నిలిచిపోయ్యాడని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కడియం ను గెలిపిచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌లు కడారి కష్ణ, దేవేంద్ర మోహన్, ఎంపీటీసీలు తీగల సిద్దు గౌడ్, ఎర్ర సోమలక్ష్మి, బోయిని రాజు, దుసరి సోమ నర్సయ్య, రంగా రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మాజీ సర్పంచ్‌లు పొన్నాల శేకర్ రెడ్డి, కద్దురి సోమీ రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరను గెలిపించాలి

- ఆరు గ్యారెంటీ పథకాలతో గడప గడపకు ప్రచారం

లింగాల ఘనపురం, అక్టోబర్ 27, (మనం న్యూస్) : స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర ను గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో మండలంలోని జీడికల్, వనపర్తి, గ్రామాలలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ (నర్సింహులు) మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అధికారంలోకి రాగానే తప్పనిసరిగా అమలు చేస్తుందని అన్నారు. మరొక్కసారి కారు గుర్తుకు ఓటు వేసి మోసపోవద్దు అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షులు పరిదే రాజశేఖర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నీలం మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు కొండబోయిన మహేష్. యాదవరెడ్డి, మాజీ సర్పంజ్ కుమారస్వామి, రాజు, రాజారవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ యువతను నట్టేట ముంచింది

- నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, అక్టోబర్ 27, (మనం న్యూస్) : యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేటా ముంచిందని తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేస్తామని చెప్పి తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నది సోనియా గాంధీ అని అన్నారు. ప్రజా దీవన యాత్రలో భాగంగా శుక్రవారం నాన్య తండ, సిద్ధార్థ నగర్ మీదుగా సాగి బాబు క్యాంప్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలింది తెలంగాణాలో బడుగు బలహీన వర్గాలు యువకులకు అడి ఆశే అయింది. బాగుపడ్డది అంటే అది కేసిఆర్ వారి కుటుంబం మాత్రమే. తెలంగాణా రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి తెలంగాణా రాష్ట్రాన్ని మొత్తం కేసీఆర్ కుటుంబం దోచుకుంది యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసింది, తెలంగాణా రాష్ట్రము నియంత పాలనలో ఉంది ప్రమాద పుటంచుల్లో ఉంది. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం ....

తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీ లన్నింటిని మాహాలక్ష్మి, రైతు భరోసా, గహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీంలను తక్షణమే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జి. రత్నాకర్ రెడ్డి, జి. రమాకాంత్ రెడ్డి, మహమ్మద్ గౌస్. లింగమూర్తి. లక్ష్మణ్ నాయక్, ఏ. రమేష్, కష్ణ, రాజేష్, సతీష్, అభినవ్, రేవతి, ఎం అశ్విని, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది శిక్షణ తరగతుల ఏర్పాట్లను పూర్తి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు, అక్టోబర్ 27, మనం న్యూస్ : ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపీఓలకు నిర్వహించనున్న శిక్షణ తరగతులకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలలో ఎన్నికల సిబ్బంది పిఓ, ఏపీఓ లకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. ఈ నెల 28, 30 తేదీలలో శనివారం, సోమవారం రెండు రోజులు మాస్టర్ ట్రైనర్స్‌చే ఎన్నికల సిబ్బంది పిఓ లకు, ఏపిఓ లకు, ఓపిఓ లకు మొదటి రోజు 450 మందికి, రెండవ రోజు 350 మంది సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడి డిఎస్ వెంకన్న, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుమ్ము లేపుతున్న ఇసుక లారీలు

- అడ్డుకున్న ఉప్పెడు వీరాపురం గ్రామస్తులు
- రెండు గంటల పైగా నిలిచిపోయిన రాకపోకలు

వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 27, (మనం న్యూస్) : మండలంలో పగలు రాత్రి తేడా లేకుండా జరుగుతున్న ఇసుక తోలకాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని గోదావరి నది తీరాల వద్ద ఇసుక సొసైటీల పేరుతో గోదావరి నుండి ఇసుక సేకరణ జరిపి ఆన్‌లైన్ ద్వారా ఇసుక విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఇసుక లారీల కారణంగా ఇప్పటికే వెంకటాపురం చర్ల ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తి స్థాయిలో దెబ్బతిన్నది. ఆ మార్గంగానే నిత్యం వందలాది లారీలు దుమ్ము రేపుతూ తిరుగుతూ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆగ్రహం చెందిన ఉప్పేదు వీరాపురం గ్రామస్తులు శుక్రవారం ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై లారీల రాకపోకలను అడ్డుకున్నారు. లారీల కారణంగా భారీ ఎత్తున దుమ్ము లేచి ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో రోగాల పాలవుతున్నారంటూ రహదారిపై రాస్తారోకో చేశారు. భారీ ఎత్తున ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. సుమారు రెండు గంటల పాటు లారీల రాకపోకలు నిలిపివేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. గతంలో ఈ విషయంపైనే అనేకసార్లు అధికారులకు విన్నవించిన ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపించారు. వాహనాలు అడ్డుకున్నప్పుడు హడావిడిగా వచ్చిన అధికారులు నామవాత్రపు హామీలు ఇస్తూ వెళ్ళిపోతుండడంతో ఇసుక లారీల ద్వారా వచ్చే దుమ్ము కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంకటాపురం పోలీసులు అక్కడకు చేరుకొని అధికారులతో మాట్లాడారు. ఇసుక లారీల కారణంగా దుమ్ము లేవకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా వాటర్ క్యూరింగ్ చేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు రాస్తారోకోను విరమించారు. ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి రహదారి మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా సదరు కాంట్రాక్టర్ పై ఒత్తిడి తేవాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించాలని ఉప్పెడు వీరాపురం గ్రామస్తులు వేడుకుంటున్నారు.

పాత్రికేయులపై దాడి ప్రతిపక్షాల కుట్ర వాస్తవం కాదు

భీమదేవరపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్) : ముల్కనూర్‌లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ రసూల్‌పల్లిలో జరిగిన పాత్రికేయులపై దాడి అంశంలో మాట్లాడుతూ మండలంలోని రిపోర్టర్లతో తాము స్నేహభావంతో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి వారితో మమేకమై మెలుగుతున్నామని అటువంటి వారిపై మేము దాడి చేశామనేది అసత్యమని ప్రతిపక్ష పార్టీలు కావాలని గొడవ దిగి వారే వీడియో రికార్డు చేస్తూ మమ్మల్ని మేము కాపాడుకునే ప్రయత్నం చేశామని పేర్కొన్నారు. అంతేకాకుండా అభివృద్ధి అనేది ఒక్కరోజులో జరిగిపోయేది కాదు అని నిరంతరం జరుగుతూనే ఉంటుందని దానికి ఎంతో కొంత కొలమానం అనేటువంటిది ఉండదని గతంలో నీటి కోసమై మహిళలు బిందెలు పట్టుకొని వెళ్లేవారని ఈ ప్రాంతంలో వ్యవసాయానికి నీటి కొరకై అర్ధరాత్రి వ్యవసాయ బావుల వద్దకు మోటార్లు పెట్టడానికి వెళ్లి కరెంట్ షాక్‌తో చనిపోయే వారిని అటువంటి కష్టాలు నేడు లేవు అని అంతేకాకుండా గ్రామాలన్నీ కూడా పట్టణాల వలె వెడల్పైన రోడ్లతో విస్తారంగా అభివద్ధి చెందాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జడ్పిటిసి వంగ రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, ఎంపీటీ సీల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు సదానందం, దార్ణ శ్రీనివాస్, ఎంపీటీసీ లు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేష్, లాజర్, నవాబ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో గండ్ర జ్యోతి పర్యటన

మొగుళ్ళపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్) : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంగాపురం, ఇస్సిపేట, చింతలపల్లి, మేదరమట్ల, ఎల్లారెడ్డిపల్లె, అంకుషాపూర్ గ్రామాలలోని భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకుల కార్యకర్తల ఆత్మీయ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొంటారని కావున ఆయా గ్రామల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, రైతు సమన్వయకమిటీ మండల,గ్రామ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గురి తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి

వరంగల్, అక్టోబర్ 27, (మనం న్యూస్) : ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అందజేసారు. వివరాల్లోకి వెళితే గీసుగొండ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న డి.అశోక్ కుమార్ గత ఆగస్ట్ 28వ తేదిన గుండెపోటు తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7 లక్షల 89 వేలల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి ఝాన్సీ కి అందజేసారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిసిపి రాగ్యానాయక్, ఏఓ రామకష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ యుగేందర్, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించవద్దు

- ఏపిఎం మాదాడి రవి

నర్మెట్ట, అక్టోబర్ 27, (మనం న్యూస్) : మండలంలోని హనుమంతపూర్ గ్రామంలో శుక్రవారం ఇంద్రధనస్సు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరు కాలం పండించినధాన్యాన్ని దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాకంగా ఏర్పాటు చేసిన దానం కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించి మద్దతు ధర 2203 కామన్ ధర 2183 కు అన్నారు. గ్రామైక్య సంఘం అధ్యక్షులు కుసుమ పాలకవర్గం వివోలు పినింటి కవిత, పుష్ప, సీసీలు కవిత యాదగిరి, కుమారస్వామి, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబా ఆశీస్సులు తీసుకున్న ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

పాలకుర్తి, అక్టోబర్ 27, (మనం న్యూస్) : మండలంలోని మల్లంపల్లి గ్రామంలో సద్గురు సేవా ఫౌండేషన్ వ్యవస్థా పకులు శ్రీశ్రీశ్రీ నిత్యా నిర్మాలానంద డా: సెలువోజు చంద్రమౌళి సద్గురు మాత చంద్రకళ హేమలత దేవి నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్టన శుక్రవారం నిర్వహించడం జరిగినది. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వేద బ్రాహ్మణ రుత్విక్కులచే పూర్ణాహుతి కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు శ్రీ సాయిబాబా ఆశీస్సులు తీసుకొని అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శిరిడీ సాయిబాబా యొక్క దివ్య ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఎంపిటిసిలు టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

మల్హార్, అక్టోబర్ 27, (మనం న్యూస్) : మండల కేంద్రం తాడిచర్లలో శనివారం మధ్యాహ్నం 1 గంటకు మల్హార్ మండల బిఆర్ఎస్ పార్టీ విస్తత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ హాజరవుతున్నారు కావున మల్హార్ మండల యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జాగిరి హరీష్ ఒక ప్రకటన తెలిపారు.

అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా

రఘునాథపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదటి నుండి కేసీఆర్ దళితులపై చిన్న చూపు చూస్తున్నారని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా కేసీఆర్ పై మండపడ్డారు. నవంబర్ 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని మండల గూడెం, ఆర్ఆర్ బంగ్లా, ఎర్రగట్టు తండా, మేకల గట్టు తదితర గ్రామాల్లో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అభివద్ధి ఫలాలు దక్కాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని అన్నారు. కేసీఆర్‌కు దళితులంటే గౌరవం లేదని, అందుకే దళితులను కాకుండా ఎస్సీ సామాజిక వర్గం మరో వ్యక్తికి టికెట్ ఇచ్చారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో టిక్కెట్ ఇవ్వడానికి ఒక దళితులు కూడా కేసీఆర్ కు దొరకలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి కెసిఆర్ దళితులను, నిరుద్యోగులను మోసం చేస్తూనే ఉన్నాడని ఇక ఆయన మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. సోనియా గాంధీ తుక్కుగూడలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మాట తప్పకుండా నెరవేరుస్తుందని తెలిపారు. రామలక్ష్మణులు అని చెప్పుకునే కడియం శ్రీహరి తాటికొండ రాజయ్య స్టేషన్ ఘనపూర్ కి చేసింది ఏమీ లేదని అన్నారు. కడియం శ్రీహరి టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో తనకు ఎదురు తిరిగిన వారిని ఎన్‌కౌంటర్ చేయించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, ఎంపీటీసీ లు అల్లిబిల్లి కష్ణ, పెర్నె ఉషా, రచ్చ సోమనాదం, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెఎంజె ఇండస్ట్రీస్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రఘునాథపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): జెఎంజె ఇండస్ట్రీస్ రైస్ మిల్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఫాదర్ రెవరెండ్ థామస్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన జెఎంజె ఇండస్ట్రీస్ రైస్ మిల్‌ను ఫాదర్, రెవరెండ్ తామస్ రెడ్డి, గాదె చిన్నపు రెడ్డి, ఎరువా అజిత్ రెడ్డి కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకొని రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో కంచనపల్లి గ్రామంలో ఇండస్ట్రీని నెలకొల్పడం జరిగిందని అన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యుగంధర్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కంచనపల్లి పిఎసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, నిడిగొండ పిఎసిఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, కంచనపల్లి సర్పంచి గవ్వని విజయ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు కామెడీ రమ్య రాజు, పేర్ని ఉషా రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఇబ్రహీం పాషా, టిడిపి నాయకులు ఎడ్ల మల్లేష్, బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు), ఉమ్మగొని నర్సయ్య గౌడ్, ఏఈ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఐదు కిలోల గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

కాజీపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్): ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టగా ఐదు కేజీల గంజాయి పట్టుబడిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గంజాయి గుడుంబా, కల్తీ మద్యం, మత్తు పదార్థాలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా సమాచారము, ఫిర్యాదుల కొరకు మొబైల్ నెంబర్ 8712659020 కు సంప్రదించగలరని కోరారు.

కొబ్బరికాయలు పూజా సామాగ్రి, తలనీలాలు వేలం ద్వారా రూ.35,05,000 ఆదాయం

పాలకుర్తి, అక్టోబర్ 27, (మనం న్యూస్): శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, తలనీలాలు పోగు చేసుకోని, అమ్ముకునే హక్క బహిరంగ వేలం కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం హైదరాబాదు నందు శుక్రవారం నిర్వహించడం జరిగినది. వేలం ద్వారా ఆలయానికి రూ35, 05,000 లక్షలు దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ బి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రం చెందిన సింగ మహేందర్ రాజు రూ 25,05,000 లక్షల పాట పాడి కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కుపొందినారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది అధనంగా రూ.3,47,000 ఆలయానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గ్రామానికి చెందిన బొజ్జ ఏడుకొండలు రూ.10,00,000 లక్షల హెచ్చు పాట పాడి తలనీలాలు పోగు చేసుకోను హక్కు దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా ఫ్లాగ్ మార్చ్

- ఓటర్లను ప్రోలోభ పెడితే ఎంతటి వారి పైన అయినా చట్టపరమైన చర్యలు తప్పవు
- సిఐ లు రంజిత్ రావు, కిరణ్

కాటారం, అక్టోబర్ 27, (మనం న్యూస్): నవంబర్ 30 న జరిగే శాసనసభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని శుక్రవారం కాటారం సిఐ రంజిత్ రావు, మహాదేవపూర్ సిఐ కిరణ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. అందుకు ముందస్తు చర్యలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వద్ద కవాతు ప్రారంభించారు. మండల పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమావళి పట్ల పౌరులకు అవగాహన కల్పించడం కోసం మండల వ్యాప్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియామావళికి లోబడి నడుచుకోవాలి, బాధ్యతగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రోలోబ పెడితే ఎంతటి వారి పైన అయినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అభినవ్, సురేష్, ప్రసాద్, నరేష్, సుధాకర్, రాజ్ కుమార్, లక్ష్మణరావు, థామస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వజనుల సంక్షేమం సబితమ్మ లక్ష్యం: ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

ఎల్బీనగర్ అక్టోబర్ 27, (మనం న్యూస్): సర్వజనుల సంక్షేమం సబితమ్మ లక్ష్యం అని మహేశ్వరం నియోజక వర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి గెలుపుకై శుక్రవారం ఆర్కేపురం డివిజన్లోని మార్గదర్శి కాలనీ, సిరి నగర్, వాస్తు కాలనీలో ఇంటింటి ప్రచారము నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలు ఆశించిన స్థాయిలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేసి చూపారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో నిలిపారని అన్నారు. రైతుబంధు, దళిత బందును ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్ర పన్నుతున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లో సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేశారని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని మరోసారి గెలిపించుకుందామని అన్నారు. ఈ ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, పెండ్యాల నగేష్, రామాచారి, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ గుప్తా, శ్రీనివాస్, సాజీద్, శేఖర్, జాహీద్, జగన్, శ్రీరాములు, బాలు శ్రీ, రమేష్, శ్రీమన్నారాయణ, లిక్కి ఊర్మిళ రెడ్డి, పటేల్ సునీత రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బుక్ ఆఫ్ రికారడ్స్ అవార్డును అందుకున్న లింగస్వామి

- సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్న రాపోలు
- 2023లో వరుసగా అవార్డుల పంట
- సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్న రాపోలు

ఎల్బీనగర్ అక్టోబర్ 27, (మనం న్యూస్): సీనియర్ జర్నలిస్టుగా, ప్రముఖ అర్‌టిఐ కార్యకర్తగా రాపోలు లింగస్వామి సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. రాపోలు లింగస్వామి స్వచ్ఛందంగా చేస్తున్న సేవలను గుర్తించి తాజాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికారడ్స్‌లో రాపోలు, లింగస్వామికి చోటు లభించింది. శుక్రవారం బాలాపూర్ లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తాను చేస్తున్న సేవలను గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికారడ్స్ ఇంటర్ నేషనల్ 2023అవార్డు, టిఆర్ విఎస్ రాష్ట్ర పురస్కారం అవార్డు, తాజాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికారడ్స్‌లో స్తానం లభించిందని వివరించడం జరిగింది. అనంతరం తెలంగాణ బుక్ ఆఫ్ రికారడ్స్ అవార్డు, సర్టిఫికెట్, మెమెంటో, బ్యాడ్జీలను మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డు గ్రహీత రాపోలు లింగస్వామికి అందించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్‌టిఐ రక్షక్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ మామిళ్ళ సత్తిరెడ్డి, గ్రేటరు హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ ఆనంద్ లు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి నాయక్ పోడ్‌లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది

- కూన దాయనంద స్వామి, అశోక్

కాటారం, అక్టోబర్ 27, (మనం న్యూస్): భూపాలపల్లి కాటార మండల కేంద్రంలో ఆదివాసి నాయక పోడు గర్జనను జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు అశోక్ ప్రధాన కార్యదర్శి దయానంద స్వామి ముఖ్య అతిథితులుగా హాజరైవారుమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటినుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తర్వాత కూడా ఆదివాసి నాయక్ పోడ్‌లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన నాయక్ పోడ్ బ్రతుకులు మారడం లేదన్నారు. కొమరంభీమ్ లాంటి పోరాటయోధుల స్ఫూర్తితో ఆదివాసీ నాయక్ పోడ్ అందరం కలిసి ఐక్యంగా ముందుకెళ్లితే మన హక్కులను మనం సాధించుకోవచ్చు అని అన్నారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని అన్నారు. 2005-06లో భూ అటవీ హక్కు చట్టం కింద పాత పద్ధతిని అనుసరించి పోడు పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. లక్ష్మీ దేవర్లకు ప్రభుత్వమే దేవాలయం కట్టించి, లక్ష్మీ దేవర పూజారులకు, శివసత్తులు పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ అందించాలని తెలిపారు. ఆదివాసీ నాయక్ పోడ్ యువకులకు డిఆర్‌డిఏ ద్వారా డ్రైవర్ శిక్షణ ఇప్పించి ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన బంధు అమలు చేయాలని, మూడెకరాల భూమి ఇవ్వాలని పేర్కొన్నారు. నాయకపోడు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నాయక్ పోడ్ జన గణంకాలను చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, గంజి రాజన్న, పొలం రాజేందర్,బచ్చాలఎర్రయ్య, పొలం మల్లేష్, రామినేని సురేందర్, సుంకరి మల్లేష్, బిసుల లక్ష్మయ్య, గుంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లయినా నేషనల్ హైవే పనులు పూర్తి కాలేదు

- ముర్రేడు రెండవ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు ?
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27, (మనం ప్రతినిధి): పదేళ్లయినా నేషనల్ హై వే పనులు పూర్తి కాలేదని, దీనికి కారకులెవరని, రాజకీయాలలో పాతతరం నాయకులు ఉండడం వల్లే మూసధోరణిలో కొత్తగూడెం అభివృద్ధి మూలనపడిందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ ఆరోపించారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఎంజీ రోడ్డు నుంచి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ, ఎక్కడైనా నేషనల్ హైవే పనులు చేపడితే సంవత్సర కాలంలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. కానీ కొత్తగూడెం పట్టణానికి మాత్రం నేషనల్ హైవే మంజూరై పది సంవత్సరాలు అవుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. ఇంకెన్నాళ్లకు నేషనల్ హైవే పనులు పూర్తవుతాయో నేషనల్ హైవే అథారిటీ అధికారుల వద్ద కూడా సమాధానం లేదని అన్నారు. ఇక్కడ ఉన్న గత నాయకులకు, ప్రస్తుత అధికార పార్టీ నాయకుల మధ్య నెలకొన్న పర్సెంటేజీల పంచాయతీల వల్లే పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. కొత్తగూడెం పట్టణ, లక్ష్మీదేవి పల్లి ప్రజల కోరిక మేరకు నిర్మాణం తలపెట్టిన ముర్రేడు బ్రిడ్జి రెండవ లైన్ పనులు సైతం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నాయి తప్ప పూర్తికావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముర్రేడు బ్రిడ్జి నుంచి భారీ వాహనాలు వెళ్లే సమయంలో బ్రిడ్జి కుదుపునకు గురవుతుందని తెలిపారు. ఒకవైపు నేషనల్ హైవే పనులు చేపట్టకపోవడం, మరోవైపు ముర్రేడ్ బ్రిడ్జి రెండవ లైన్ పనులు సంవత్సరాల తరబడి అదే పనిగా జరుగుతుండడం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు.కాలం చెల్లిన నాయకుల వల్ల కొత్తగూడెంకు ఒనగూరేది ఏమీ లేదని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి విషయంలో బీఎస్పీ పార్టీకి స్పష్టమైన అవగాహన ఉందని, అందుకు తగిన ప్రణాళికను సైతం రూపొందించిందని అన్నారు. ఒక్కసారి బీఎస్పీ పార్టీని గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థిగా నిలబడిన తన ఏనుగు గుర్తుపై అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యార్మీ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

వరంగల్ టౌన్, అక్టోబర్ 27, (మనం న్యూస్): వరంగల్ ఎల్బీనగర్‌లో ఖాదరియా మజీద్‌లో గ్యార్మీ వేడుకలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మత పెద్దలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

సరూర్ నగర్‌లోని శ్రీనిధి ఉన్నత పాఠశాల విద్యార్థిని మార్పద సిరి రెడ్డి 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జిమ్నాస్టిక్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి ఐదు బంగారు పథకాలు సాధించింది. ఫస్ట్ ఫ్లోర్ ఎక్సైజ్ అండ్ ఈవెన్ బార్ బ్యాలెన్సింగ్ బిమ్ టేబుల్ వాలెట్ అండ్ ఆల్ రౌండర్ పథకాలను గెలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నల్లపాటి వెంకటేశ్వర రావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, స్కూల్ ప్రిన్సిపల్ ఆరుట్ల శిరీషలు సిరి రెడ్డిని సత్కరించారు, అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

- ఎల్బీనగర్ అక్టోబర్ 27(మనం న్యూస్)

రానున్న ఎన్నికల్లో గొడవలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్ఐ అభినవ్

కాటారం, అక్టోబర్ 27, (మనం న్యూస్) : రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో గొడవలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం ఎస్సై అభినవ్ హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రజలు, పలు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. గతంలో జరిగిన ఎన్నికల గొడవలలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గత ఎన్నికలలో గొడవలకు బాధ్యులైన వారిని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై అభినవ్ వెల్లడించారు.

కమలం సభ..... అట్టర్‌ఫ్లాప్.....?

- పది నిమిషాల వ్యవధితోనే ప్రసంగం ముగించిన అమిత్‌షా
- సభలో కనిపించని జోష్
- మీటింగ్ ప్రాంగణంలో పలు చోట్ల ఖాళీ కుర్చీల దర్శనం
- సభ స్థలి నుంచి ముందే వెళ్లిన మహిళలు
- నిరాశ చెందిన.....కాషాయ అభిమానులు

సూర్యాపేట, అక్టోబర్ 27, మనం ప్రతినిధి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన భారతీయ జనతా పార్టీ జన గర్జన సభ చప్పగా సాగిందని విమర్శలు ఆ పార్టీ వర్గాల నుండే వినపడుతుంది..... కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పాల్గొన్న ఈ బహిరంగ సభలో పలుచగా జనంలేక వెలవెలబోయింది.... కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రసాంగాన్ని వినాలనే జోష్‌తో దూరబార ప్రాంతాల నుంచి వచ్చిన కమలనాథులకు నిరాశే ఎదురైంది..... కనీసం పది నిమిషాల వ్యవదిలోనే అమిత్‌షా ప్రసంగాన్ని ముగించడం తీవ్ర అసహనం కలిగించింది..... అధికార బిఆర్ఎస్ పార్టీ పాలనను ఎండగట్టడంలో అమిత్‌షా విఫలమయ్యారనే వాదన వినపడుతుంది.... రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్ర సహాయ మంత్రి కిషన్ రెడ్డి మాత్రమే కొంతమేర ఉత్తేజ పరిచే ప్రసంగాన్ని చేశారే తప్ప అమిత్‌షా ప్రసంగం మాత్రం ఇక్కడి ఆ పార్టీ అభిమానులను నిరాశకు గురిచేసిందనే చెప్పవచ్చు..... సభ కొనసాగుతున్నంతసేపు ఏలాంటి జోష్ కనిపించలేదు..... సభ ప్రాంగణంలో పలు చోట్ల ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడం గమనార్హం..... అంతే కాకుండా సభకు వచ్చిన మహిళలు ప్రసంగం మొదలుకాకుండానే వెనుదిరిగిన దృశ్యాలు దర్శనమిచ్చాయి..... రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలపై ఒకటి రెండు అంశాలే తప్ప పెద్దగా విమర్శించిన దఖాలులేకపోవడంతో ఇదేమి సభ అంటు ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు చెవులు కొరుక్కుంటున్నట్లు వినిపించింది..... అధికార పక్షం బిఆర్ఎస్, ప్రతి పక్ష కాంగ్రెస్ పార్టీని ఆడపదడపా విమర్శించడమే తప్ప విధాన పరంగా ప్రసంగించకపోవడం బిజెపి శ్రేణులను కలవర పెడుతుంది..... ఎన్నికలు సమీపిస్తున్న వేళ నూతన ఉత్తేజంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జన గర్జన సభ నాయకులు, కార్యకర్తలను పూర్తిస్థాయిలో చైతన్య పరచలేదనే వాదనలు బలంగానే వినబడుతున్నాయి..... రాష్ట్రంలో జరిగిన కీలక పరిణామాల నేపథ్యాలలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు..... బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయనే అపవాదుకు చెక్ పెట్టె విధంగా ప్రసంగం జరుగలేదనే విషయాన్ని అక్కడున్న కొంతమంది కార్యకర్తలే చెప్పుకోవడం కొసమెరుపు.... రెట్టింపు ఉత్సహంతో జరగాల్సిన సభ ఒక్కసారిగా నైరాష్యానికి గురి చేసిందనే విమర్శలు తలెత్తుతున్నాయి..... ఎన్నికల సమయం కావడంతో పేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పోటి చేసే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఒకరకంగా ఇబ్బందికరంగా మారే పరిస్థితి కనబడుతుందని, రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

బహుజనుల బ్రతుకులు మారలేదుః వట్టె జానయ్య

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 27, మనం న్యూస్: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులు మారుతాయని అనుకుంటే, రాష్ట్రంలో రెండు పర్యాయాలు గెలిచిన బిఆర్ఎస్ పార్టీ వల్ల ఏలాంటి ఫలితం లేదని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట, చివ్వెంల, పెన్ పహాడ్ మండలాలలో పలువురు ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలను జానయ్య యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో అగ్రకులాలు రాజ్యమేలుతున్నాయని, అడుగడుగున బహుజనులను మోసం చేస్తు వారి పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం ఏర్పడగానే దళితుడిని సిఎం చేస్తానని, మూడెకరాల భూమిని ఇస్తానని, దళిత బంధు పథకాన్ని దళితులందరికి అందిస్తానని, బిసి బంధును బిసిలో కొందరికే పరిమితం చేసి మిగిలిన వారికి అన్యాయం చేశారని, కల్లుగీత కార్మికులకు రూ. 5 లక్షలు ప్రమాద బీమాగా ఇస్తానని గౌడ కులస్తులను మోసం చేశారని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని నిరుద్యోగులను ఇవ్వకుండా కాలం వెళ్లదీశారని, ఇలా చెప్పుకుంటు పోతే వారి ఆగడాలకు బలైంది బహుజనులేనని ఇకనైన మౌనం వీడి రాజ్యాధికారం దక్కే విధంగా బిఎస్పీని గెలిపించాలని కోరారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అభివృద్ధి చేశానని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వీరి మాటలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, అగ్రకులాల నుండి విముక్తి కొరకు బిఎస్పీ ఏనుగు గుర్తును గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని రాజ్ నాయక్ తండాకు చెందిన భూక్యా భద్రమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న జానయ్య సతిమణి 13వ కౌన్సిలర్ వట్టె రేణుక మృతురాలికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు గునగంటి జనార్దన్, బెల్లంకొండ వెంకన్న, ఆకుల సైదులు, కుంభం వెంకన్న, అన్వేష్, సైదులు, కృష్ణయ్య, స్టాలిన్, సతీష్, శివ, బోయ సైదులు, సతీష్, రవి, భూక్యా అనసూయ, రవి, సైదా, లింగ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గపు పాలను సాగనంపాలి

- మాజీ ఐఎఎస్ మురళి

తిరుమలగిరి, అక్టోబర్ 27, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు పాలనను సాగనంపాలని, జాగో తెలంగాణ సోషల్ నెట్ వర్క్ కన్వీనర్ మాజీ ఐఎఎస్ ఆకునూరి మురళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జాగో తెలంగాణ బస్ యాత్ర తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తుంగతుర్తి ప్రాంతంలో 5 సంవత్సరాలలో వేయ్యి కోట్ల ఇసుక కుంభకోణం జరిగిందని ఆరోపించారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకులు బాగుపడుతాయంటే, కేసిఆర్ కుటుంబం బాగుపడిందని తెలిపారు. కేసిఆర్ కాళేశ్వర ప్రాజెక్ట్ గొప్పదని చెప్పి ఇప్పుడు పిల్లర్లు కుంగిపోయి ప్రమాదంగా తయారు అయ్యాయన్నారు. రైస్ మిల్లుల యజమానులతో దళారులు కుమ్మక్కై, అన్నదాతలను నిలువున దోపిడి చేస్తున్నారని పేర్కొన్నారు. రుణమాఫి పూర్తి స్థాయిలో జరుగలేదని, వాడవాడలా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయని, యువతను తాగుబోతులుగా తయారు చేసి ఉపాధికల్పించకపోవడం ఏంటాని ప్రశ్నించారు. ఇదేమని ఎదిరిస్తే దాడులకు సైతం దిగుతున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైన యువత మేల్కుకోని కేసిఆర్ మాఫియాను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోవినాయకరెడ్డి, లక్ష్మీనారాయణ, సాయిబాబా, గోవర్ధన్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

యల్లావుల జయమ్మ మృతి బాధాకరం

హుజూర్‌నగర్, అక్టోబర్ 27, మనం న్యూస్: పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు యల్లావుల లింగయ్య సతీమణి యల్లావుల జయమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్, పట్టణ సీపీఐ కమిటీ సభ్యులు జయమ్మ మృతదేహంపై పార్టీ కండువ కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ. జయమ్మ మృతి పార్టీకి తీరనిలోటని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుబూతి తెలిపారు. ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి జయమ్మ మృతి పట్ల సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు యల్లావుల రాములు, పాలకూరి బాబు, ఉస్తేల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, ధనుంజయనాయుడు, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య, గొట్టే రామయ్య, జక్కుల వీరయ్య, అట్లూరి హరిబాబు, యరగాని గుర్వయ్య, నాగారపు పాండు, అజీజ్‌పాషా, బెల్లంకొండ అమర్‌లు పాల్గొన్నారు.

సెల్ఫీ పాయింట్స్ పరిశీలన

సూర్యాపేట, అక్టోబర్ 27, మనం ప్రతినిధి: జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని ఓటర్లకు ఓటు పై అవగాహన కల్పించే సెల్ఫీ పాయింట్స్‌ను శుక్రవారం కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓటర్లను చైతన్యపరిచేందుకు ఈ ఓటర్ సెల్ఫీ పాయింట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈవిఎం, వివి ప్యాట్స్‌పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆశోక్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్, అక్టోబర్ 27, మనం న్యూస్: మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో గురువారం రామాలయ దేవాలయం అవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలో విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని కులపెద్దలు తీర్మాణించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవరకొండ శంభయ్యచారి, ప్రధాన కార్యదర్శిగా సోమవరపు వెంకటాచారి, కోశాధికారి ఉప్పల లక్ష్మీనర్సయ్య, గౌరవ అధ్యక్షుడిగా కడవెండి వెంకటాచారి, గౌరవ సలహాదారులుగా చెన్నుమల్లు పిచ్చయ్య, ధర్మూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా చేపూరి నర్సింహచారి, సహయకార్యదర్శిగా విశ్వరూప చారి, కార్యవర్గసభ్యులుగా వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, అమరయ్య, శంకరచారి, వెంకటబ్రహ్మం, శ్రీనివాస్, గోపీకృష్ణ, నరేష్, నర్సింహచారి, వెంకటాచారిలను కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగేంద్రచారి, శ్రీనివాసచారి, నరేష్, నాగయ్య, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి

తిరుమలగిరి, అక్టోబర్ 27, (మనం న్యూస్): రానున్న ఎన్నికలో బీజేపీ బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న ప్రకటించిన పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాలను అధికారంలో ఉండి ఇన్ని రోజులు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ నిన్న ప్రకటించిన వాగ్దానాలు నేటి వరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ తాను ప్రకటించిన హామీలను నేటికి 10 సంవత్సరాలు అవుతున్న అమలు చేయలేదన్నారు. గత వాగ్దానాలని అమలు చేయిని కేసీఆర్ కొత్త హామీలను అమలు చేస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచిందన్నారు. ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం ఉద్యోగకు మాత్రం ఐఆర్ ఇవ్వడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధనాలు అనుసరిస్తున్న బీఆర్ఎస్ మతోన్మాద బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, కడారి లింగయ్య, రాయల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల విధులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ప్రోసిడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని ఈఎన్నికల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూవిధుల నిర్వర్తించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ జనరల్ గురుకులంలో మాస్టర్, ట్రైనర్లతో ప్రోసిడింగ్ అధికారులకు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రోసిడింగ్ అఫీసర్‌కు ఇచ్చే బుక్‌లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల రోజు సిబ్బందికి తగు సూచనలు చేయాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్ పుర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రోసిడింగ్ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈమేరకు ప్రోసిడింగ్ అధికారులకు ఫామ్ 12 ఫారం ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకొని వినియోగించుకోవాలన్నారు. ఈసమావేశంలో వివిధ మండలాల తహసిల్దార్లు, డీటీ హరిచంద్రప్రసాద్‌తో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడపకు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు

తుంగతుర్తి, అక్టోబర్ 27, (మనం న్యూస్): తుంగతుర్తి మండల పరిధిలోని గానుగుబండలో ఎన్నికల్లో భాగంగా జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిపెస్టో గురించి కుణ్ణంగా వివరించడం జరిగింది. అలాగే ఈనెల 29న తిరుమలగిరిలో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకర్గంలో నిత్యం ప్రజల మద్య ఉంటూ ప్రజల సమస్యలపై కృషి చేస్తు ప్రతి ఊరిలో గడప గడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి పనులు తెలియజేస్తు మూడవ సారి కారు గుర్తుకు ఓటు వేసి కిశోరన్నను మెజార్టీతో గెలిపించి మన గ్రామాల అభివృద్ధికై కృషి చేయాలని ఈసందర్భంగా తెలిపయజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలపాక పరమేష్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు గుండగాని శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కంచర్ల కుశలవరెడ్డి, యూత్ అధ్యక్షుడుంజాల ప్రవీణ్, వీరన్న, పంజాల యాదగిరి, సురేష్, సోమయ్య, రమేష్, వార్డు సభ్యులు సూర్యప్రకాష్, కట్ల చంద్రయ్య, నాగమ్మ, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి, అక్టోబర్ 27, (మనం న్యూస్): తిరుమలగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నెమ్మరగొమ్ముల స్నేహలత అధ్యక్షతన శుక్రవారం జరిగింది. వివిధ శాఖలకు చెందిన అధికారులు మూడు నెలల కాలంలో చేసిన కార్యక్రమాలను చదివి వినిపించారు. ఈసమావేశంలో జడ్పీటీసీ అంజలిరవీందర్, ఎంపీడీవో ఉమేష్‌చారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని దర్గాలో ప్రత్యేక పూజలు

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 27, (మనం న్యూస్): తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి గాదరి కిశోర్‌కుమార్‌తోనే సాధ్యమన్నారు. భారీ మెజార్టీతో కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీను, బొమ్మరబోయిన వెంకన్న, లొడంగి నాగరాజు, కుంభం నాగరాజు, నిమ్మల యాదయ్య, చింతల సురేష్, కమటం రాజు, గోగుల రాంమ్మూర్తి, సందీప్, మహేష్, శేఖర్, రాజు, సమ్మయ్య, నరేష్, శ్రీకాంత్, రాజశేఖర్, స్వామి, శిగ, నవీన్, శ్రీను, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనగర్జన సభకు బయలుదేరిన బీజేపీ నాయకులు

నాగారం, అక్టోబర్ 27, (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం బిజేపి తలపెట్టిన జనగర్జన సభకు నాగారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేశగాని నర్సయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికులకే పట్టం కట్టాలని స్థానికేతరులను తరివికొట్టాలన్నారు. టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలు ప్రజలను ప్రలోభాల గురి చేస్తున్నాయని అన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో శాగంటి వీరభద్రయ్య, శాగంటి సత్తయ్య, మల్లెపాక ఎలేందర్, శోభ, గెండెల ఉప్పలయ్య, సోమశేఖర్, దశరధ, గోపి, శేఖర్, లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి
- అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

మేళ్ళచెర్వు, అక్టోబర్ 27, మనం న్యూస్: మేళ్ళచెర్వు మండల కేంద్రానికి చెందిన ముస్లిం బజార్,చెర్వుకట్ట కాలనీకు చెందిన 150మంది రషీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మేల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చానన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఇమ్రాన్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- ఎన్నికల ఖర్చుల వివరాలను పకడ్బందిగా నమోదు చేయాలి
- అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు
- ప్రతి రాజకీయ పార్టీ సభలు, ర్యాలీలను క్షుణ్ణంఆ పరిశీలించాలి
- ప్రతి ఒక వ్యయాన్ని నమోదు చేయాలి
- సంబంధిత అధికారులతో సమావేశం
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, అక్టోబర్ 27, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారిణి సి.శ్రీ మాలతో కలిసి ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై సబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలన బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేరకు నియోజకవర్గంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలను ఏర్పాటు చేశామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం, ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈబృందాలు కట్టుదిట్టంగా విధులు నిర్వహించా ల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను నగదు, మద్యం, పంపిణీను గుర్తించడం, రిపోర్టు చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. ప్రస్తుతం పంట దిగుబడి వచ్చే సమయం వస్తున్నందున రైతులు పంట డబ్బులు తీసుకునే అవకాశం ఉందని వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా రైతులు రసీదు దగ్గర ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారిణి సి.శ్రీమాల మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు ఎన్నికల వ్యయ వివరాల నమోదు ఒక అంశమైతే, ఎన్నికల నోటిఫికేషన్ నుంచి కౌంటింగ్ ముగిసే వరకు మరో ఎత్తుగా ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో జరిగే ప్రతి రాజకీయ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు, బోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డు చేయాలని అన్నారు. అక్రమ,నగదు, మద్యం,పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఈసమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, మాస్టర్ ట్రైనర్ రాంమోహన్, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ టీం, అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్సెండీచర్ అబ్జర్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్

గోదావరిఖని, అక్టోబర్ 27, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గం గత ఐదు సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరిఖని సీతానగర్లోని కూరగాయల మార్కెట్లో మక్కాన్సింగ్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అందుకు మార్కెట్లో ఉన్న సమస్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. ఎమ్మెల్యే తన స్వలాభం కోసం పనిచేస్తూ ప్రజలను విస్మరించాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఆరు పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వ్యాపారస్తులు తమ మద్దతును మక్కాన్‌సింగ్ కు ప్రకటించారు.

బడుగు బలహీన వర్గాల కోసమే ధర్మ సమాజ్ పార్టీ

హుజురాబాద్, అక్టోబర్ 26, (మనం న్యూస్): బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడటానికి ధర్మసమాజ్ పార్టీ ఏర్పడిందని ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిలువేరు రాకేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ 119 నియోజకవర్గాల్లో పోటీ చేయబోతుందని అందులో భాగంగానే తనపై నమ్మకం ఉంచి హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై ధర్మ సమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారద న్ మహారాజ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నుంచి పోటీ చేసి అందరి ఆశీస్సులతో గెలుపొంది హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు అన్ని రకాలుగా సేవలందిస్తానని ఆయన అన్నారు. ఈసారి ధర్మసమాజ్ పార్టీ గుర్తు అయిన టార్చ్ లైట్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నవంబర్ మొదటి వారంలో తమ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని, మేనిఫెస్టోలో ఉచిత విద్య వైద్యంతో పాటు పేద బడుగు బలహీన వర్గాల కోసమే పూర్తిస్థాయిలో మేనిఫెస్టో ఉంటుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలువేరు శ్రీకాంత్, నాయకులు రాకేష్, గట్టు మల్లు, రాజు, సది, అశోక్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అరవింద్ ప్రత్యేక పూజలు

మెట్ పల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్)ఎంపీ ధర్మపురి అరవింద్ కోరుట్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొట మొదటిసారిగా నియోజకవర్గ పర్యటనలో భాగంగా ముందుగా మెట్ పల్లి పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను కలవడానికి వచ్చిన మెట్ పల్లి పట్టణ గ్రామీణ రైతులతో మాట్లాడారు. అనంతరం కోరుట్ల పట్టణంలో జరిగే కార్యక్రమానికి బయల్దేరారు. తనను కోరుట్ల నియోజకవర్గం బీజేపీ అభ్యరిగా బీజేపీ పార్టీ ఆదేశించిందని తన అమ్మమ్మ ఊరు కోరుట్ల ఇక్కడి నుంచి పోటీ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటారని, అన్ని విధాల సహకరిస్తారని, వారికి తాను సేవ చేయాలనే ఉద్దేశంతో తమముందుకు వచ్చానని అన్నారు. తమ సహకారంతో రెండు పట్టణాలు నియోజకవర్గ మండలాలు పూర్తిస్థాయిగా అభివృద్ధి చేస్తానని అదేవిధంగా నియోజకవర్గ రైతులకు ఏ ఇబ్బంది లేకుండా అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, నాయకులు సురభి నవీన్ రావు, జేఎన్ వెంకట సునీత, గుంటుక సదాశివ్, నవీన్, మర్రి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిన కౌన్సిలర్ భాగ్యలక్ష్మి

పెద్దపల్లి,అక్టోబర్ 27, (మనం ప్రతినిధి): బీఎస్పీలో పెద్దపల్లి బీఎస్పీ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి పెద్దపల్లి దాసరి ఉష ఆధ్వర్యంలో బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా. ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బొంకూరి సురేందర్ (సన్ని) వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అక్రమ కేసులు, దాడులు, వార్డులకు వచ్చే నిధులలో జరిగే అవినీతి అక్రమాలను అరికట్టడానికే బీఎస్పీలో చేరారని తెలిపారు. పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉష ఎమ్మెల్యేగా భారీ మోజార్టీతో గెలిపించుకుంటామని ధీమ వ్యక్తం చేశారు.

రాముడు తిరిగిన నేల నుంచి రావణున్ని తరిమి కొట్టండి

- బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి

గోదావరిఖని, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాముడు తిరిగిన నేల నుండి రావణాసురున్ని తరిమికొట్టాలని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి వ్యాఖ్యానించారు. శుక్రవారం గోదావరిఖని సప్తగిరి కాలనీలో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో కొంత మంది నాయకులు అవినీతిని లీగల్‌గా మార్చుకొని కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశానికి, రాష్ట్రానికి సమర్థవంతమైన పాలన అందిస్తామన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో ఎంతో మంది యువకులను ఈ ప్రాంత నాయకులు మోసం చేశారని, వారిని ప్రజలు నిలదీసే పరిస్థితులు వచ్చాయన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేస్తారని నరేంద్ర మోడీపై అధికార పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీటిని కూడా అందించలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రామగుండం ఆడబిడ్డగా,మహిళా అభ్యర్థిగా,బిజెపి నాయకత్వాన్ని బలపరిచి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో నరేంద్ర మోడీ సమర్థవంతమైన పాలన అందిస్తూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత మహిళలకు, యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. వరదలతో సప్తగిరి కాలనీ మునిగిన సమయంలో కనీసం ప్రజలను ఆదుకోవడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు.తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని రామగుండం నియోజకవర్గం ప్రజలను కోరారు.అనంతరం నాయకులు ఇప్ప లత,నరసింహులు ఆధ్వర్యంలో పలువురు మహిళలు బిజెపి పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో సుమలత, రమ, రేణుక, స్వప్న, పుష్ప, కొమురమ్మ, మంజుల, శ్రీలత, నిరోష, కమల, కనకవ్వ, రజిత, లక్ష్మి, కమల, జ్యోతి, భవాని, పద్మ, రాధమ్మ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటా

- మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని,అక్టోబర్ 27, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ గా బరిలో ఉంటాననిమాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ వెల్లడించారు. శుక్రవారం గోదావరిఖని శివాజీ నగర్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుత నియోజక వర్గంలో చాలా మంది తన సహకారం, నాయకత్వం కోరుకుంటున్నారన్నారు. ఎవరు ఎంత డబ్బు ఖర్చు చేసినా, చేసిన పనులను ప్రజలు మర్చిపోరని తెలిపారు. విద్యావంతుడిగా, అనుభవం ఉన్న నాయకుడిగా, సమర్థవంతమైన నిజాయితీ పాలనను అందిస్తాననే నమ్మకం తనపై ప్రజలకుందని, అందరి ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జాలి రాజమణి, నాయకులు పిడుగు కృష్ణ, మంచి కట్ల బిక్షపతి, వడ్లూరి రవి, మామిడాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ స్థాయి వాలీ బాల్ పోటీల విజేత ఆర్జీ-1,ఆర్జీ-2 జట్టు

రామగిరి,అక్టోబర్ 27, మనం న్యూస్: కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వి కే.శ్రీనివాస్ అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ-3 అండ్ ఏపీఏ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కంపెనీ స్థాయి వాలీ బాల్ పోటీల ముగింపు మరియు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం రాణి రుద్రమాదేవి క్రీడా ప్రాంగణమునందు నిర్వహించడం జరిగినది. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వికే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. గౌరవ అతిథులుగా ఆర్జీ-3 జీఎం ఎన్,సుధాకరరావు,ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో 6 రీజియన్ల జట్లు(బెల్లంపల్లి/మందమర్రి)కాల్వశ్రీరాంపూర్) ఆర్జీ-1 అండ్ 2)ఆర్జీ-2/ భూపాలపల్లి)(మణుగూరు/ ఇల్లందు)(కార్పొరేట్/కొత్తగూడెం ఏరియా) క్రీడాకారులు పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఫైనల్స్‌లో ఆర్జీ-1 అండ్ 2,బెల్లంపల్లి/మందిమర్రి జట్లు తలపడగా ఆర్జీ-1 అండ్ 2 విజేత నిలిచినది.రన్నర్స్‌గా బెల్లంపల్లి/మందమర్రి జట్టు నిలిచినదని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని డైరెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా3 ఉద్యోగుల కోసం క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తు క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. మన సింగరేణి సంస్థలో మంచి నైపుణ్యము గల క్రీడకారులు ఉన్నారని,ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడాకారుడు ఇంకా నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని అన్నారు. కోల్ ఇండియా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం డి.బైద్య, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్‌రెడ్డి,డివైపిఎం గుర్రం శ్రీహరి, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్శ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ బూసీ వెంకటేశ్వర్లులతో పాటు ఇతర అధికారులు,స్పోర్ట్స్ సూపర్వైజర్‌లు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారాలు పాల్గొన్నారు.

మాజీ డివైడిజిని సన్మానించిన ఏపీఏ జీఎం

రామగిరి, అక్టోబర్ 27, మనం న్యూస్ : డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎస్.కె.దాస్ శుక్రవారం అడ్రియాల లాంగ్వల్ గనిని సందర్శించారు. వారిని ఊపిఏ జీఎం కె.వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించి,స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అడ్రియాల లాంగ్వాజ్ గని సంబంధించిన వివరాలను,భవిష్యత్తు ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకుని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వరరావు,ఏజీఎం ఎం.శ్రీనివాస్, ఎస్ఓయం ఎం.తిరుపతిలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన సృజన్ కుమార్

సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 27, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వాలీబాల్ అకాడమీ క్రీడాకారుడు సృజన్ కుమార్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. 67వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాల్లో తెలంగాణ వాలీబాల్ జట్టు తరపున పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్‌లో ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి అజ్మీరా రాందాస్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ దేవత ప్రభాకర్, సృజన్ కుమార్‌తో పాటు అకాడమీ కోచ్‌లు సంపత్ కుమార్, జగన్ మోహన్‌లను అభినందించారు.

హోరెత్తుతోన్న ప్రచారం

- పోటాపోటీ ప్రచారం సాగిస్తోన్న అభ్యర్థులు

శంకరపట్నం, అక్టోబర్ 27, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న కొద్దీ ప్రధాన పార్టీల ప్రచార సరళి హోరెత్తుతోంది. మానకొండూరు నియోజకవర్గ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచార సరళిని పోటాపోటీగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ, సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ప్రచార కార్యక్రమాల ను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ తమకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దుర్గపు తిరుపతి, చందుతో పాటు ఇతర నాయకులు పాల్గొనగా, బిజెపి తరపున మండల పార్టీ అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకటరెడ్డి, నాయకులు దొంగల రాములు పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు. అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ తరపున జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, పార్టీ నాయకులు కేసర సంపత్, బుద్ధార్థి సంపత్, కోడూరి వీరస్వామి పార్టీ నాయకులు పాల్గొని ప్రచారం సాగించారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

వీణవంక, అక్టోబర్ 27, (మనం న్యూస్): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి కనీస మద్దతు ధర రూ. 2200లు అందేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారులను మండలంలోని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానందున రైతులు కనీస మద్దతు ధరకు నోచుకోక తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మండలంలో దాదాపు 90శాతం పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని ఎన్నికల సంఘం వారు జోక్యం చేసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసి సకాలంలో ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలనికోరారు.

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బిఆర్ఎస్‌లోకి

తొర్రూరు, అక్టోబర్ 25, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వడ్డెర సంఘం, కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు బుధవారం పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రూపాని ఐలయ్య, రూపాని రాజు, ఇంద్రయ్య, జయబాబూ, లింగన్న, ప్రేమ్ సాగర్, సంపత్, నాగరాజు, వెంకన్న, నరేష్, ఉప్పలయ్య, చైతన్య, నరేష్ తదితరులు ఉన్నారు. వీరంతా ఎంపీపీ ఉపాధ్యక్షుడు వీరస్వామి, రైతు కోర్డినేటర్ పొడిశెట్టి వెంకన్న, ఉపసర్పంచ్ వెలికట్ట సోమన్న, ఈ రెంటి సాయి, వెలికట్ట మధు తదితరుల అధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. పెద్ద మగ్యా తండా నుంచి. తొర్రూరు మండలం పెద్ద మగ్యా తండాకి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు 70 మంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం పాలకుర్తిలోబిఆర్ఎస్‌లో చేరారు. వాళ్లకి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చీకటాయ పాలెం నుంచి. తొర్రూరు మండలం చీకటాయ పాలెం గ్రామానికి చెందిన సాధు చంద్రయ్య, తమ్మి మల్లికార్జున్, పల్లె సుమన్, మేర కృష్ణ, పొడిశెట్టి సంపత్, బాలగాని రాజు, పల్లపు యాకయ్య, ఓరుగంటి కుమార్‌లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బుధవారం పాలకుర్తిలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కాగా ప్రస్తుత ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని, భారీ మెజారిటీ లభించే విధంగా కృషి చేయాలని మంత్రి సూచించారు. పార్టీలోకి చేరిన వాళ్లకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని మంత్రి మాట ఇచ్చారు.

మంత్రి ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులిచ్చిన కుట్టు శిక్షణ ట్రైనర్లు

తొర్రూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చులకు రాయపర్తి, తొర్రూరు, పెద్ద వంగర కుట్టు శిక్షణ ట్రైనర్లు 10 వేల రూపాయలు జమ చేసి ఇచ్చారు. ప్రభుత్వ పేదరిక నిర్మూలన సంస్థ, ఎర్రబెల్లి ట్రస్టు అధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఉచిత శిక్షణ కొనసాగుతున్నది. కాగా, శిక్షణ ఇచ్చిన ట్రైనర్లు తమ కృతజ్ఞతను చాటుకుంటూ, చందాల రూపంలో వేసుకొని ఆ మొత్తాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు శుక్రవారం అందచేశారు. తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఉప్పలయ్య విగ్రహానికి పూలమాల వేసిన బిఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర, అక్టోబర్ 27, (మనం న్యూస్): మండలంలోని చిన్నవంగర గ్రామ సర్పంచి జలగం లక్ష్మీ భర్త కీ'శే'జలగం. ఉప్పలయ్య 12వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఉప్పలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జలగం లక్ష్మి మాట్లాడుతూ తన భర్త చిన్నవంగర గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు చేశాడని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంలా భావించి సహాయం చేసేవాడని అన్నారు. తన కుమారుడు జలగం శేఖర్ కూడా సేవా దృక్పథంతో గ్రామ ప్రజలకు అండదండగా ఉంటున్నాడు, నేను నా కుమారుడు బ్రతికినన్నాళ్లు ప్రజలకు సేవ చేయడానికే ఉన్నామని ఆమె పేర్కొన్నారు. తన కుమారుడు జలగం శేఖర్ మాట్లాడుతూ నా తండ్రి ఆశయాలు చాలా గొప్పవని తన తండ్రి చెప్పిన బాటలోనే నడుస్తున్నానని,ప్రజలే నాకు బలం ప్రజలే నా బలగం అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రావు, గ్రామ పార్టీ లీడర్ పాకనాటి సునీల్ రెడ్డి, సీనియర్ నాయకుడు పాకనాటి సోమారెడ్డి, గ్రామ ఇన్చార్జి శ్రీరామ్ సంజయ్, కుటుంబ సభ్యులు, వివిధ కుల సంఘ అధ్యక్షులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే మాలల అభివృద్ధి

తొర్రూరు, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఐక్యతతోనే మాలల అభివృద్ధి సాధ్యమని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో మాల మహానాడు ఆవిర్భావ వేడుకలు సంఘ డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్థానిక ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో మాలలు క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు.మాలల సమస్యల పరిష్కారం,అభ్యున్నతి కై 2006 అక్టోబర్ 27 న అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ ఏటూరు నాగారం కేంద్రంగా తెలంగాణ మాల మహానాడు పురుడు పోసుకుందని తెలిపారు. అంచెలంచెలుగా సంఘం విస్తరించి నేడు జాతీయ మాలమహానాడుగా విస్తరించి అనేక పోరాటాలకు చిరునామాగా నిలిచిందన్నారు. దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ, మాలల అస్థిత్వమే లక్ష్యంగా బుద్ధుడు,పూలే, అంబేద్కర్‌ల సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్ళడంలో మాల మహానాడు కృషి ఎనలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యనమల రాకేష్, ఎడ్ల రాజు, యనమాల క్రాంతి, మనోజ్ కుమార్, అనిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి బీజేపీ చేరాలి

- ప్రజల దీవెనలతో బిజెపి గెలవాలి

పెద్దవంగర, అక్టోబర్ 27, (మనం న్యూస్): ప్రతి ఇంటికి బిజెపి చేరాలి పాలకుర్తిలో బిజెపిని గెలిపించాలి అని పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు, శుక్రవారం పెద్దవంగరం మండల కేంద్రంలో బిజెపి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండ వ రోజు 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని, గడపగడ పనుతాకి ప్రజలతో మమేకమౌతు న్నామని లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు, బీజేపీ పార్టీ పట్ల తమ అభిమానాన్ని, మద్దతును తెలుపుతున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈసారి బీజేపీ భారీ మెజారిటీతో గెలిచి సత్తా చాటుతామని, పాలకుర్తి గడ్డపై కాషాయం జెండా ఎగురుతుందని వ్యాఖ్యానించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్, నాయకులు తలారి సోమయ్య, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

తొర్రూరు, అక్టోబర్ 27, (మనం న్యూస్): ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మండలంలోని భోజ్యా తండాకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు మాలోతు రమేష్, యూత్ నాయకులు సందీప్, ప్రతాప్, భాస్కర్, అశోక్, రవి, సాయి, మురళి, నవీన్ లు బీఆర్ఎస్ లో చేరారు. హరిపిరాల గ్రామ శివారు కాశె గూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్ హుస్సేన్, షేక్ మదార్, ఎండీ ఖాదర్, షేక్ ఇమామ్, షేక్ అక్బర్, ఎండీ ముజీద్ తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.రాష్ట్ర మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసపడొద్దన్నారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించుకోవాలన్నారు. బీఆర్ఎస్ పటిష్టతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమర్థిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్వన్గా నిలిచిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాలని. ఇక్కడ (పాలకుర్తిలో) దయన్న ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ మాలోతు కాలు నాయక్, నాయకులు కోటి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై కాంగ్రెస్ కపట ప్రేమ

కురవి అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ రైతుల పై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తూ,కపట ప్రేమ చూపిస్తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, బిఆర్ఎస్ మండల కన్వీనర్ ముండ్ల రమేష్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయడానికి వీల్లేదు, రైతు బంధు ఆపాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన దానికి నిరసనగా నేడు కురవి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పాలిట కపట ప్రేమ చూపిస్తుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతులకు రైతుబంధు,రైతు భీమా, 24 గంటల కరెంటు, నిరంతరం కాళేశ్వరం జలాలు, సరైన సమయంలో విత్తనాలు,పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ కేసీఆర్ గారు రైతులను కడుపులో పెట్టి కాపాడుతుంటే,కాంగ్రేస్ పార్టీ మాత్రం రైతుల పాలిట రాబంధు పాలన తీసుకొచ్చి మళ్ళీ గోస పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది అని మండిపడ్డారు. కేసీఆర్ గారి ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతిగా ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే కరెంటు కాటు తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్‌లు దొడ్డ గోవర్ధన్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు గుడిబోయిన రాంచంద్రయ్య, నూతక్కి నరసింహా రావు,మేక నాగిరెడ్డి, బాణోత్ తుకారాం నాయక్, గార్లపాటి భరద్వాజ రెడ్డి, తోట రమేష్, ఎంపీటీసీలు భోజ్యా నాయక్, చిన్నం భాస్కర్, నాయకులు సంగం భరత్, విజయ్, గణేష్, మల్లికార్జున్, భద్రయ్య, వినోద్, మల్లయ్య, రవి, ప్రసాద్, రపేల, వీరన్న, కృష్ణ, రామకృష్ణ, యుగేందర్, వెంకన్న, వీరన్న, సుందర్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలి

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి, అక్టోబర్ 27, (మాన్ న్యూస్): నియంతృత్వ పాలనతో ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ గారడి మాటలతో కుటుంబ పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర పాలకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ కొరవి మండల కేంద్రంలో భూపోరాట వాసులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా సచివాలయానికి రాకుండా ఏకపక్ష విధానాలతో కుటుంబమే అధికార కేంద్రంగా ఫామ్ హౌస్ సీఎంగా పాలన సాగిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ , ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం గావిస్తూ, కార్మిక వర్గ పోరాటాలను అణగదొక్కుతూ, ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కి, తమ గారడి మాటలతో ప్రజలను మభ్యపెట్టే విధానాలు ఎల్లకాలం కొనసాగవని, తెలంగాణ ప్రజలు నయా దొర కేసిఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనదని, శాశ్వతంగా ఫామ్ హౌస్‌లో ఉండేటట్లు అన్ని వర్గాల ప్రజలు ఓటుతో తీర్పునివ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు . పేదలు ఆక్రమించుకున్న భూములకు కొత్త ప్రభుత్వంలో హక్కు పత్రాలు సాధించే విధంగా సిపిఐ ప్రయత్నాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నే వెంకన్న, గుట్టయ్య, దైద నితిన్, కురాల వీరన్న, నక్క ఉమా, హేమలత, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో ఘనంగా మాలమహానాడు ఆవిర్భావ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27, (మనంప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో జాతీయ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్. మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సహొ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఎన్నికల నియమావళి పాటిస్తూ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా కొత్తగూడెంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో మాల మహానాడు జెండాను ఆవిష్కరించి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్నటువంటి మాల సోదర సోదరీమణులందరికీ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. కుల మూర్ఖత్వం కోసం కాకుండా కుల ప్రజాస్వామ్యం కోసం మాల మహానాడు పనిచేస్తుంది తెలంగాణ ఏర్పాటులో మాలమహానాడు పాత్ర ప్రత్యేకం మరియు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మాల మహానాడు అలుపెరుగని పోరాటాలు చేస్తుందని అదేవిధంగా రాబోయే ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ అయితే మాలలకు దళితులకు పెద్దపీట వేస్తుందో ఆ పార్టీకు జిల్లావ్యాప్తంగా మాలమహానాడు మద్దతు ఉంటుందని, ఏ రాజకీయ పార్టీ అయితే మాలలను వంచిస్తుందో, రాజకీయంగా అణగదొక్కాలని చూస్తుందో, ఆ రాజకీయ పార్టీలకు మనుగడ లేకుండా చేస్తామని ,జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాలలో గ్రామస్థాయి నుండి నియోజవర్గ స్థాయి వరకు మాల మహానాడు కమిటీలు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని, మాలలను నిర్లక్ష్యం చేసిన రాజకీయ పార్టీలకు సమాధి తప్పదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికల. పుష్పలత, జనరల్ సెక్రెటరీ లావణ్య, ఉపాధ్యక్షురాలు కల్పన, జిల్లా నాయకురాలు కొచ్చర్ల. కమలా రాణి, కొత్తగూడెం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు స్వర్ణ లత, నియోజకవర్గం అధ్యక్షులు గుడివాడ. రాము, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కార్తీక్, కొత్తగూడెం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు సలాం, శంకర్, జి. వెంకటేశ్వర్లు, మోహన్, సంతోష్ కుమార్, ప్రణీత్, మహిళా నాయకురాలు కవిత, సుప్రజా, మౌనిక, విజయలక్ష్మి, సాయి తేజ తదితర మాల మహానాడు జిల్లా నియోజకవర్గ మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది.

సంక్షేమ పథకాలను నిలిపివేయమనడం హేయమైన చర్య

మరిపెడ అక్టోబర్ 27, (మనం న్యూస్): టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను నిలిపివేయమనటం హేమమైన చర్య అని గత 8 సంవత్సరాలుగా రైతులకు అందజేస్తున్న రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల కమిషనర్ను కోరడం సిగ్గుచేటని మండల రైతులు శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రధాన రహదారిపై గంటపాటు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు ప్రతి ఏటా ఇచ్చేరైతుబంధు ఇవ్వద్దనిపిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి ఎన్నికల కమిషనర్ కుఫిర్యాదు చేయడం పట్లకాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంతశ్రద్ధ, ప్రేమ, ఉందో తెలుస్తుందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకరైతులకు రైతు బీమా రైతు బంధు 24 గంటల కరెంటు లాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివస్తే ఇవన్నీ నిలిపివేస్తారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమండల రైతులు ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, కిషన్ నాయక్, గణేష్, వెంకటేశ్వర్లు, కోటేష్, దిగజర్ల శ్రీనివాస్, బాలాజీ నాయక్, లతీఫ్, వస్తం నాయక్, రాందాస్, బోడ రెడ్యా,ఉప్పలయ్య, ఇద్దయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

- తొర్రూరు ఆర్డీవో నరసింహారావు

మరిపెడ, అక్టోబర్ 27, (మనం న్యూస్): త్వరలో జరగనున్న ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ! నామినేషన్ దాఖలు ప్రక్రియ, స్క్రూట్ ని ఉపసంహరణ ,గుర్తుల కేటాయింపు, లపై రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. తాగునీరు ,విద్యుత్ సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బిఎల్ఓ ల సహకారంతో ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సైదులు, ఆర్డిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

కురవి, అక్టోబర్ 27, (మనం న్యూస్): నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నుండి ఎమ్మెల్యే రెడ్యానాయక్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ ముండ్ల రమేష్, బి.ఆర్.ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు కోరారు. కురవి మండలంలోని లింగ్య తండాకె లో కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త రెడ్యానాయక్ గెలుపులో సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేస్తు, అందుబాటులో ఉన్న నేత రెడ్యానాయక్ గారని అన్నారు. రెడ్యానాయక్ గెలిస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉప సర్పంచ్ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు రపేల, వెంకన్న, రామకృష్ణ, యుగేందర్, జగిత్య, పండరీ, రఘు, సుమన్, వెంకన్న, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు రైతు బీమా కావాలంటే బిఆర్ఎస్ అధికారంలోకి రావాలి

- గడపగడపకు బి.ఆర్.ఎస్ పథకాలు
- తన హయాంలోనే నియోజకవర్గానికి వేలకోట్ల నిధులు
- అభివృద్ధికి...అభివృద్ధి నిరోధకులకు మధ్య యుద్ధం ఇది
- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27, (మనంప్రతినిధి): రైతుబంధు రైతు బీమా కావాలంటే బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో హేమచంద్రపురం, తెలగరామవరం తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వనమా మాట్లాడుతూ, కొత్తగూడెంలో 50000 మంది ప్రభుత్వ లబ్ధిదారులు 5న కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. గడపగడపకు బి.ఆర్.ఎస్ పథకాలు అమలవుతున్నాయని, కొత్తగూడెం అభివృద్ధికి సాయశక్తుల పనిచేసానని, తన హయాంలోనే నియోజకవర్గానికి వేలకోట్ల నిధులు మంజూరు చేయించానని, అభివృద్ధికి అభివృద్ధి నిరోధకులకు మధ్య యుద్ధం జరగబోతోందని ఎంఎల్ఎ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. బి.ఆర్.ఎస్ పార్టీ పేదల పార్టీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదల అభివృద్ధి, అభ్యున్నతి కోసమేనని ఆ విషయం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి తెలుసని కొత్తగూడెం నియోజకవర్గఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నవంబర్ 30 న జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వనమా నియోజకవర్గంలో విస్తృతగా పర్యటిస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం, కారుకొండ రామవరం, తెలగ రామవరం, గడ్డి గుట్ట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకొని ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్‌ల కొత్తగూడెం పాల్వంచలను సుందరంగా తయారు చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ప్రతి ఇంటికి చేరుతుందని బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంట్లో ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు 50,000 మంది ఉన్నారని అన్నారు. మూడోసారి కూడా బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రానున్నదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ప్రతి గ్రామానికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి వర్తింపజేయడంతో పాటు ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తానన్నారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 3 వేల పెన్షన్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాన్ని రూపొందించాలని పేర్కొన్నారు. పెన్షన్లను పెంచడంతోపాటు రైతు బీమా రైతు బంధు పథకాలను కూడా పెంచడం జరుగుతుందన్నారు. కుల మతాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి కనిపిస్తుందని చిన్న పిల్లవాడిని అడిగిన చెప్తారన్నారు. గూడెం అభివృద్ధికి శాయ శక్తుల పనిచేశానని మన హయాంలోనే వేల కోట్ల నిధులు మంజూరయ్యాయి అన్నారు. గడప గడపకు టిఆర్ఎస్ పథకాలు అందాయని పేర్కొన్నారు. రైతు బంధు రైతు బీమాలు కావాలంటే బి.ఆర్.ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం నియోజకవర్గం లోఅధికంగా అమలైంది అన్నారు. కొన్ని పార్టీలు మూసుకులేసుకొని ప్రజల ముందుకు రాబోతున్నాయని మరి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధికి అభివృద్ధి నిరోధకులకు మధ్య జరుగుతున్న యుద్ధం ఇది అని అన్నారు. యుద్ధంలో అభివృద్ధి గెలుస్తుంది అన్నారు. ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వేయాలని కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 5వ తేదీన కొత్తగూడెంలో కెసిఆర్ పర్యటించిన ఉన్నారని ఆరోజు నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నగరంలో తుమ్మల విస్తృత ప్రచారం

- కాంగ్రెస్‌లోకి 42వ డివిజన్ కార్పొరేటర్
- సిఎం వచ్చిన రోజే బిఆర్ఎస్‌కు షాక్

ఖమ్మం, అక్టోబర్ 27, (మనం బ్యూరో): మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను కలిసి మద్దతు కోరారు. నగరంలోని 42వ డివిజన్ కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల, శేషగిరి దంపతులు కాంగ్రెస్‌లో చేరారు. జిల్లాకు కేసీఆర్ వచ్చిన రోజే బిఆర్ఎస్‌కు తుమ్మల షాకిచ్చారు.

తుమ్మల పర్యటన వివరాలు...

– ఖమ్మం పట్టణ టిడిపి సీనియర్ నాయకులు గద్దె. విజయ్ కుమార్, అకాల మరణం చెందడంతో వారి పార్థివదేహాన్ని. గోపాలపురంలోని వారి ఫ్యాక్టరీ దగ్గర తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు.

– ఖమ్మం పట్టణం 43వ డివిజన్‌లో ఉన్న డాక్టర్. ప్రసాద్ , డాక్టర్ మోపర్తి సుమంత్ బాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా తుమ్మల కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ అల్పాహారం విందు తో పాటు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.

– ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ 42వ డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి దంపతులు తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మి నారాయణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

– 31 వ డివిజన్ లో ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో తుమ్మల పాల్గొన్నారు. పంపింగ్ వెల్ రోడ్, గ్రైన్ మార్కెట్ రోడ్, సుందరయ్య నగర్, మైసమ్మ గుడి రోడ్డులో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు మంగళ హారతులు ఇచ్చి వందలాది మంది తుమ్మల వెంట నడిచారు.

– ఖమ్మం పట్టణ ముస్తఫా నగర్ 18వ డివిజన్‌లో ఉన్న బొమ్మ ఇన్స్టిట్యూట్స్ అధినేత రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు బొమ్మ. రాజేశ్వర

రావు ఇంటికి తుమ్మల వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు.

– ఖమ్మం పట్టణ 40 వ డివిజన్ సీనియర్ నాయకులు బొమ్మ. రాములుని వారి ఇంటికి వెళ్లి తుమ్మల మర్యాదపూర్వకంగా కలిశారు.

– ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం రాంక్య తండా గ్రామంలో మాజీ ఎంపీపీ మాలోత్ సంతు, శాంతా కుమారుని వివాహ వేడుకల్లో తుమ్మల పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఖమ్మం మాజీ ఎమ్మెల్యే యూనిస్ సుల్తాన్‌ని ఆయన ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా తుమ్మల కలిశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ, బాలసాని లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు జావిద్, కమర్తపు. మురళి పాల్గొన్నారు.

–ఖమ్మం పట్టణ 58వ డివిజన్ బీసీ కాలనీ రోడ్‌లోని ఖమ్మం జిల్లా కంప్రెషర్, ఓనర్, అండ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయాన్ని తుమ్మల ప్రారంభించారు.

ఘరానా మోసం ఆరోపణలు అవాస్తవం

- కావాలనే మా కుటుంబంపై కక్ష్య గట్టి దుష్ప్రచారం చేస్తున్నారు
- అభిరామ్ అనే వ్యక్తి నుండి మాకు ప్రాణహాని ఉంది
- రక్షణ కల్పించండి భాదితులు నార్ల మల్సూరు

ఖమ్మం, అక్టోబర్ 27, (మనం న్యూస్): మా కుమార్తె అయిన నార్ల మౌనిక మీద చేసిన ఆరోపణలు సరైనవి కావని చైన్ సిస్టంలో పెట్టిన డబ్బులను మాకు ఇచ్చినట్లుగా చూపించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఖానాపురం వాస్తవ్యులు నార్ల మల్సూర్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మౌనిక ఎస్టేట్ లేదని అది ఒక ఫారం అని అది ఓన్లీ బ్యాంక్ ఎకౌంట్ అని అన్నారు. ఆభరణ జ్యూయలరి, సురక్ష ట్రేడింగ్ పేరుతో బారి మోసం చేసి బోర్డు తిప్పేసిన కంపెనీ చూపించి ఏమి తెలియని అమ్మాయిని అనవసరంగా దీంట్లోకి లాగి మా పిల్ల జీవితాన్ని నాశనం చేస్తున్నారని వాపోయారు. మాయ మాటలు చెప్పి, మోస పూరితంగా ఆడపిల్లను అడ్డుపెట్టుకుని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక ఆధారాలు మా దగ్గర ఉన్నాయని ఇదంతా కావాలని చేస్తున్నారని అన్నారు . సురక్ష ట్రేడర్స్ ద్వారా పెట్టుబడి పెట్టిన నగదుకు ఆర్నెళ్లలో రెట్టింపు ఇస్తామని ఆశ పెట్టగా అభిరామ్ టీం ద్వారా 40 లక్షలు కట్టారని ఆ తర్వాతకి కంపెనీ మూసివేశారని. ఖానాపురం పోలీస్ స్టేషన్లో కంపెనీ పేరు మీద ఎఫ్ఐఆర్ అయిందని అన్నారు. ఆ తర్వాతకి పోలీసు వారు పిలిపించి అడగగా సురక్ష ట్రేడర్స్ కంపెనీ ద్వారా 14 లక్ష రూపాయలు వచ్చినయని మిగతా డబ్బుల కోసం నార్ల మౌనిక నుబలవంతంగా ఒత్తిడి చేయగా 100 బాండ్ పేపర్ మీద నవంబర్ 10వ తారీకు ఇస్తామని పోలీసు వారి సమీక్షంలో రాసిచ్చామన్నారు. దీంతోపాటు రెండు ఎంపీటీ చెక్కులు మరియు 10 లక్షల రూపాయలు ఇచ్చామని అన్నారు. ఈ నెల 25వ తారీఖున మా కుమార్తె అయిన నార్ల మౌనిక దిపూల పండ్లు జరుగుతున్న సమయంలో కావాలని గోరింట్ల అభిరామ్ అనే వ్యక్తి ఇంటి దగ్గరికి సంబంధం లేని వాళ్ళని ఇంటికి తీసుకువచ్చి దుర్భాషలాడుతూ గొడవ చేశారని, దాంతో పెళ్లి ఆగిపోయిందని మా పిల్ల భవిష్యత్తు ఆగం చేశారని, మా పిల్ల సూసైడ్ చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారని అన్నారు. తెలుసుకొని కావాలని వచ్చి మా పరువు కి భంగం కలిగించారని పేర్కొన్నారు. నా పిల్లకు జరిగిన అన్యాయం భవిష్యత్తులో ఎవరికి జరగకుండా ఉండాలంటే వారి పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నా కుటుంబానికి ఎటువంటి ప్రాణహాని జరగకుండా చూడాలని, నాకు నా కుటుంబానికి ఏది జరిగినా దానికి బాధ్యులు వారే అని తెలిపారు. మీరు రెండు కోట్ల రూపాయలు పెట్టామని ఆరోపించారు కదా అది నిజమే అని నిరూపించగలరా మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నాం. నేలకొండపల్లికి చెందిన వాసం రాధాకృష్ణ అనే వ్యక్తికి దీనికి సంబంధం లేకపోయినా ఉన్నట్టుగా సృష్టించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, వెంకన్న, వీరబాబు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతరులు నిర్మిస్తున్న భవనాలను ఆపండి

- 1/70 పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 27, (మనంప్రతినిధి): విద్యానగర్ గ్రామపంచాయతీలో గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని, యదేచ్ఛగా ఏజెన్సీ గ్రామపంచాయతీలో గిరిజనేతరులు బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం అడ్డుకట్ట వేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ హెచ్చరించారు. విద్యానగర్ గ్రామపంచాయతీలో గిరిజనేతరులు చేపడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను వెంటనే నిలిపివేసి గిరిజన చట్టాలైన 1/70, పెసా చట్టాలను పరిరక్షించాలని గ్రామపంచాయతీ ఈఓ బొంతు బాబురావుకు లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. గిరిజనేతర్లు బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం చేపడుతుంటే పంచాయతీ అధికారులు, రెవిన్యూ అధికారులు గిరిజనేజర్లకు అమ్ముడుపోయి గిరిజన చట్టాలను తూర్పు పొడుస్తున్నారని వెంటనే గిరిజన చట్టాలను పరిరక్షించి 1/70 యాక్ట్ పరిధిలో నిర్మాణాలు వెంటనే నిలిపియాలని గిరిజన ఇతరులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగిలాల్ నాయక్, బాదావత్ తులసి రామ్ నాయక్, రవి, పరుశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ సభకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా.. ఒకరి మృతి

- ఆరుగురికి తీవ్ర గాయాలు..

కూసుమంచి, అక్టోబర్ 27, (మనం న్యూస్): మండలంలోని జీళ్లచెర్వులో శుక్రవారం జరిగిన సిఎం కేసీఆర్ సభకు హాజరయ్యేందుకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో ఒకరు మృతి చెందారు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని గైగోళ్లపల్లి నుంచి వస్తున్న ట్రాక్టర్ శివాలయం రోడ్‌లో నాన్ తండా వద్ద డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పది మందికి తీవ్రంగా, కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన అల్లి అనుసూర్య అలియాస్ కోటమ్మ(50) మృతి చెందింది. గాయపడిన వారిలో నర్సి రెడ్డి, తురక యమున, తేలు సావిత్రి, అల్లి యాలాద్రి, అమృతా చారి, తురక నరసింహ, తురక వెంకన్న, మధుసూదన్ రెడ్డి, నరసింహచారి, కోట ఎల్లమ్మ కోట మల్లమ్మ, ములుకూరు నర్సిరెడ్డి, రాములమ్మ, కోట రమ్య, కోట రామయ్య, తదితరులు ఉన్నారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు, ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సందర్శించారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ తనయుడి ప్రచారం

ఖమ్మం, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ వారి తనయుడు పువ్వాడ నయన్ రాజ్ శుక్రవారం సర్దార్ పటేల్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్, వివిధ క్రీడాకారులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఖమ్మం అభివృద్ధిని కొనసాగించటానికి కార్ గుర్తు పై ఓటు వేసి మళ్ళీ అజయ్ కుమార్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యువజన్ నాయకులు సరిపూడి సతీష్, పోట్ల శ్రీకాంత్, పునుకొల్లు పృథ్వి, కూరాకుల వెంకటేశ్వర్లు, సరిపూడి గోపి సందేశ్, వల్లభనేని సాయి, సరిపూడి వెంకటేశ్వర్లు, లగడపాటి నవీన్, వలి, సామినేని ఉదయ్ తతిదరులు పాల్గొన్నారు.

పలువురు పుర ప్రముఖులను కలిసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఖమ్మం నగరంలోని పలువురు పుర ప్రముఖులను బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. దండా గురవయ్యా, దండా సత్యవతి, దొండ పాటి వెంకటేశ్వర్లు, కృష్ణా రావు, శ్రీనివాస రెడ్డి, వెంకట్ రెడ్డి, పంది హనుమంత్ రావు కుటుంబం, బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, ఆళ్ళ సత్యనారాయణ, దిరిశాల వేంకటేశ్వర రావు, కమతం రామా రావు, కొండేటి గోపి, బత్తుల సరోజ, జానకి రామయ్య కుటుంబం, రెమిడీచర్ల మాధవరావు –లీలావతి దంపతులు, పొట్రు వేణుగోపాల్, తుళ్ళూరు రామారావు, ఏ.మురళీ ధర్ రావు ఉషా రాణి దంపతులు, బండ్ల సత్యనారాయణ-సరోజినీ కుటుంబం, కమతం రామకృష్ణ, చింతల వెంకన్న, కర్నాటి సంధ్య, సుధాకర్, రామా కోటయ్య కుటుంబాలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు .రానున్న ఎన్నికల్లో తనకు పూర్తి మద్దతు తెలిపి తనను గెలిపించాలని కోరారు .కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, కురాకుల వలరాజు, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, వల్లభనేని రామారావు, కాటా సత్యనారాయణ బాబ్జీ పాల్గొన్నారు.

మీ బాధల్లో.. సంతోషాల్లో నేనున్నా

- మూడోసారీ గెలిపించండి
- బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఖమ్మం నగరంలో 26వ డివిజన్ చర్చ్ కాంపౌండ్ లోని పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర అధ్వర్యంలో వారి నివాసంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యేగా నా ప్రయాణం ప్రారంభించిన నాటి నుండి నేను మీ వెంటే ఉండి మీ కష్టాల్లో, బాధల్లో, ఇబ్బందుల్లో సంతోషంలో, ఆనందంలో పాలు పంచుకున్నానని అన్నారు. ప్రజల కష్టాల్లో కనపడని వ్యక్తి, కరోనా సమయంలో కాకరకాయ పంచని వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. నా అభిమతం అభివృద్ధి మాత్రమేనని, ఏ స్వార్థం లేకుండా పని చేస్తున్నానని, కొనసాగుతున్న అభివృద్ధి ఆగకూడదంటే బిఆర్ఎస్‌ని గెలిపించాలని కోరారు. క్రిస్టియన్ సంస్థలకు సంబందించిన భూములు, చర్చ్‌లకు అండగా నిలబడ్డానని గుర్తు చేశారు. క్రిస్టియన్ కుటుంబాల్లో, వారి మనసుల్లో నా స్థానం పదిలమని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఏంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం, బిషప్ కొడిరెక్క పద్మా రావు, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఏర్పుల కిషోర్, సురేష్, సుధాకర్, పల్లా కిశోర్, కనపర్తి సంజీవరావు, కొమ్ము నాని తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలంగాణ మాల మహానాడు ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంక్ష, తెలంగాణ మాలల ఉనికి వెరసి 2006 అక్టోబర్ 27 న జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఏటూరు నాగారం కేంద్రంగా పురుడు పోసుకున్న తెలంగాణ మాల మహానాడు అంచలంచెలుగా నేడు జాతీయ మాలమహానుడిగా విస్తరించిందని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ తెలిపారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణ సాగర్ గ్రామంలో తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి రవివర్మ మాట్లాడుతూ దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ, మాలల అస్తిత్వమే లక్ష్యంగా బుద్ధుడు, పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకువెళ్లడంలో సైనికుల పని చేస్తున్నారని తెలియజేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాయపూడి రామ్ కుమార్, సలవాది యశ్వంత్, పెరుమల్ల రాజు, అవిటి గిరి, పగిడిపల్లి రాహుల్, పిల్లి నితిన్, పగిడిపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం

(మొదటిపేజీ తరువాయి)

భూమి కేటాయింపు, పూర్తిస్థాయిలో దళిత బందును అమలు చేయకపోగా కమిషన్ల రూపంలో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు దోచుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే మస్లీజ్ పార్టీకి ఓటు వేసినట్టేనని అన్నారు. మూడవ సారి ముఖ్యమంత్రిగా కేటిఆర్‌ను చేయాలనే ఉద్దేశ్యంతోనే కేసిఆర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, 9 సంవత్సరాల పాలనలో ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అవినీతి తాండవిస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాల పేరా దోపిడికి పాల్పడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలకు కేంద్ర నిధులు 80 శాతం ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటిని తీసుకుని వచ్చి సమ్మక్క సారక్క యూనివర్సిటిగా నామకరణం చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని, మహిళలు గౌరవంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఇంటింటికి మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం గత నాలుగు సంవత్సరాలుగా 5 కేజీల ఉచిత బియ్యం అందిస్తున్నామని, కిసాన్ సమృద్ధి యోజన కింద ఎకరానికి రూ. 6వేలును రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, రాష్ట్రంలో మరోకసారి కేసిఆర్ అధికారంలోకి వస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తాడని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లుగా వివాస్పదంగా ఉన్న అయోధ్య రామాలయం సమస్యను ప్రధాని మోడీ పరిష్కరించారని, కాశ్మీర్ సమస్యను రూపుమాపడంలో కృషి చేశారని తెలిపారు. కుటుంబ పాలనకు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఆరాటపడుతున్నాయని, బిజెపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు, నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యావైద్యారంగాన్ని ప్రతిష్టపరుస్తాం: కిషన్‌రెడ్డి

రాష్ట్రంలో త్వరలో జరుగబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలో వస్తే విద్యా, వైద్యరంగంలో సమూల మార్పులను చేపడతామని, అవినీతి అంతమొందిస్తామని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన జనగర్జన సభలో పాల్గొని మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నాయకులేలాభ పడ్డారని, ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి పథకాలు పూర్తి స్థాయిలో అందలేదని, రైతులకు రుణమాఫి, నిరుద్యోగులకు ఉద్యోగ నోటి ఫికేషన్‌లు పూర్తిగా అందించలేకపోయారని విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, విద్యకు సరైన వెసులుబాటు ఇవ్వని ముఖ్యమంత్రి మధ్యానికి మాత్రం ప్రధాన్యత ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎల్‌కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యగా అందిస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి పనికైనా కేంద్ర ప్రభుత్వం నిధులు అధిక మొత్తంలో అందిస్తుందని తెలిపారు. ఉచితంగా పేదలకు 6 కేజీల బియ్యాన్ని ప్రతినెల అందిస్తున్న ప్రభుత్వం బిజెపి అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ పథకమైన అది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల కొరకు మాత్రమే ప్రవేశ పెట్టిందని,వారే లాభపడ్డారని విమర్శించారు. సూర్యాపేటలో అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

మంచిర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్) : స్థానిక ఆరవ వార్డులోని ఎన్‌టిఆర్ నగర్‌లో ప్రజలతో కౌన్సిలర్ శ్వేత రమేష్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గాదె సత్యంల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి నడిపెల్లి దివాకర్ రావును మరొకసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, అన్ని వర్గాల వారికి వివిధ రూపాల్లో పథకాలు వర్తిస్తున్నాయని ముచ్చటగా మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మంచిర్యాలలో బారాసా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఎన్నికల నూతన మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్, సిపి

నిజామాబాద్, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా వినియోగించనున్న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి అనువైన వసతులను పరిశీలన జరిపారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను నిశితంగా పరిశీలిస్తూ, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాల్‌లలో వాటర్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, అగ్ని ప్రమాదాలు వంటి వాటికి ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని చోట్ల విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని తన వెంట ఉన్న ఆర్ అండ్ బీ ఇంజినీర్లకు సూచించారు. అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎలక్షన్ అబ్జర్వర్లు పరిశీలన నిమిత్తం వచ్చే సమయానికి మరమ్మతులు, ఆధునికీకరణ పనులన్నీ పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజు, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ బి.నరేష్, శ్రీరాం కుమార్, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేనివి

- అదనపు ఎస్పీ చంద్రయ్య

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 27, (మనం న్యూస్): పోలీస్ అమరవీరుల సంస్మరణ భాగంగా శుక్రవారం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్, వివిధ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆన్ లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వారిని స్మరిస్తూ అన్ని పోలీస్ స్టేషన్స్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీస్ విధులు, పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, ఆయుధాలు, పోలీస్ స్టేషన్ ఆవరణ, టెక్ టీం రూమ్, తదితర పరిసరాలను అలాగే విహెచ్ఎఫ్ వైర్‌లెస్ సెట్‌లను చూపించి వారు నిర్వహిస్తున్న విధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. నిందితులను అరెస్టు చేయడం, కేసు పరిశోధన చేయడం తదితర అంశాల గురించి వివరించారు. ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి చాలనాలు విధించే పద్ధతి షీ టీమ్ పైన అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీస్ శాఖలో వినియోగించే ప్రతి ఆయుధం వల్ల విద్యార్థులలో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఓపెన్ హౌస్ ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు మరువలేమని వారి త్యాగాలను స్మరిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ఉపేందర్,ఆర్ఎస్ఐశ్రవణ్‌యాదవ్‌పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

సవాళ్లను అలవోకగా ఎదుర్కోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అమిత్షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ట్రైనీ ఐపీఎస్‌ల నుంచి ఆయన గౌరవవందనం స్వీకరించారు. ముందుగా నేషనల్ పోలీస్ అకాడమీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి అమిత్‌షా నివాళులర్పించారు. అనంతరం ఐపీఎస్ అధికారుల కు దిశానిర్దేశం చేశారు. దేశ ప్రతిష్టలు కాపాడంలో పోలీస్ వ్యవస్థ రోల్ చాలా కీలకమని, దేశాని కి సేవలు అందించ డంలో ఐపీఎస్‌లు శక్తి వంచ న లేకుండా కృషి చేయాలని అమిత్షా అన్నారు. పీడిత ప్రజల అభ్యున్నతి, భద్రత కోసం నిబద్ధతతో పనిచేయాలన్నారు. 75వ బ్యాచ్ ఐపీఎస్ శిక్షణలో 33 మంది మహిళలు ఉండడం సంతోషం, గర్వకారణం. సైబర్ నేరాల అదుపు, నేరగాళ్లకు చెక్ పెట్టడంలోనూ టెక్నాలజీపై ఐపీఎస్‌లు దృష్టి కేంద్రీకరించాలి. భవిష్య త్‌లో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను ఐపీఎస్‌లు అలవోకగా ఎదుర్కొవాలి. అంతిమంగా ఐపీఎస్‌లు ప్రజల భద్రత అందించడంలో మనసులు గెలవాలని అమిత్షా పిలుపు నిచ్చారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లుల భించాయి. కర్తవ్య నిర్వహ ణలో అమరవీరుల బలిదానం ప్రేరణ కావాలి. వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు సవాళ్లు విసురుతున్నాయి. క్రిప్టో కరెన్సీతో దేశ ఆర్థిక వ్యవస్థ బల హీనానికి యత్నిస్తున్నారు. హవాలా, నకిలీ నోట్ల కట్టడికి మరింత పటిష్ఠంగా పోరాడాలి. ఆంగ్లేయుల కాలంనాటి 3 చట్టాలను మార్చాల్సి ఉంది. సీఆర్పీసీ, ఐపీసీ, ఎవిడెన్స్ చట్టాల్లో మార్పులు చేయాల్సి ఉంది. ఈ మూడు చట్టాల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసి పార్లమెంట్ ముందుంచింది. త్వరలోనే నేర చట్టాల బిల్లు ఆమోదం పొందుతుంది. శాసనసనాలను సురక్షితంగా ఉంచడమే పాత చట్టాల ఉద్దేశంగా ఉండేది. ప్రజల హక్కులను సురక్షితంగా ఉంచడం కొత్త చట్టాల ఉద్దేశం. కొత్త చట్టాల ఆధారంగా అధికారులు ప్రజలకు రక్షణ కల్పించాలి అని అమిత్షా పిలుపునిచ్చారు. ట్రైనీ ఐపీఎస్‌ల్లో 14 మందిని తెలుగు రాష్ట్రాలకు కేటాయించారు. విజయవంతంగా మొదటి దశ శిక్షణ పూర్తి చేసిన యువ ఐపీఎస్ అధికారులు విధినిర్వహణలో తొలి అడుగు వేయబో తున్నారు. శుక్రవారం ఉదయం సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అ కాడమీ (ఎస్వీపీఎన్పీఏ)లో 75వ రెగ్యులర్ రిక్రూటీస్ (ఆర్ఆర్) బ్యాచ్‌కు చెందిన 155 మంది యువ ఐపీఎస్ అధికారులు, వీరితోపాటు శిక్షణ పొందిన మరో 20 మంది విదేశీ అధికారులు పాసింగ్ ఔట్ పరేడ్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళ సై, తెలంగాణ డీజీపీ అంజనీ కు మార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే రైతుల వ్యతిరేకి

- జడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణ్ రావు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 27, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల వ్యతిరేకి అని జడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతుల వ్యతిరేకి కాబట్టి రైతుబంధును ఆపాలంటూ మాట్లాడుతున్నారు. ఇందులో భాగంగానే ఉత్తంకుమార్ రెడ్డి రైతుబంధును ఆపాలంటూ ఈసీకి ఫిర్యాదు చేశామంటూ తెలిపారని లక్ష్మణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై ఇంత కక్ష కడుతున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో మట్టి కరిపించాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో రైతుల పక్షపాతి అయిన బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని తెలిపారు. నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మూడోసారి కేసీఆర్‌ను సీఎంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి రేణుక కిషన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె సుభాష్, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుళ్ళ పెల్లి నర్సింహారెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు జంగిడి సత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, ఎంపీటీసీలు మధు, నాయకులు రాజు నాయక్, వరద సతీష్, అజ్మీర తిరుపతి నాయక్, నాయకులు హాసన్ బాయి, రాజు, అనిల్, ప్రమోద్, ముందటి రాము, పసుల భాస్కర్, సిరికొండ నాగరాజు గన్నమనేని సుధాకర్ రావు, సురభి కాంతారావు, కాలు నాయక్, ప్రమోద్ బంటీ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ విధి విధానాలు సమన్వయ సమావేశం

ధర్మపురి, అక్టోబర్ 27, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి మోహన్ జోషి ,జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అసెంబ్లీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ధర్మపురిలోని స్థానిక శ్రీలక్ష్మీ నరసింహ గార్డెన్స్ నియోజకవర్గ స్థాయి బూత్ ఎజెంట్ల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూత్ ఏజెంట్ల నిర్వహించవల్సిన విధులు,నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి ఏమి లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు. తప్ప అర్హులైన పేద వారికి ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, ఎంపిటిసి తిరుపతి, సర్పంచ్ సత్యనారాయణ, మురళి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగిలి, వెల్లటూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, పెగడపల్లి మండల యూత్ అధ్యక్షుడు అనిల్, ధర్మారం మండల యూత్ అధ్యక్షుడు మహిపాల్, బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, గొల్లపెల్లి మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, టౌన్ యూత్ అధ్యక్షులు తిరుపతి, టౌన్ అధ్యక్షులు మహేష్, అసెంబ్లీ అధ్యక్షులు శ్రవణ్, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

స్టింగ్ ఆపరేషన్‌లో సక్సెస్ అయిన మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్) : కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామసర్పంచ్ డొంకన విజయమొగిలి తెలంగాణ ఉద్యమం నుండి తెలంగాణ రాష్ట్ర సిద్ధించే వరకు అహర్నిశలు కష్టపడి పార్టీని ముందుండి నడిపించి మనోహర్‌రెడ్డిని రెండుసార్లు గెలవడానికి ముఖ్య భూమిక పోషించిన సర్పంచ్ ఆ పార్టీలో ఉండలేక అవమానాలు ఎదుర్కొని టిఆర్ఎస్ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీలో చేరుతూ తనకున్న అనుభవాన్ని అంతా జోడించి విజయరమణారావు గెలుపు కోసం రేపటి నుంచే మొదలవుతా అని శపథం చేసి విజయరమణారావు గెలుపు కోసం కృషి చేస్తానని ఎన్నో ప్రలోభాలకు గురిచేసఇన లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని ఆయన ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి నాయకత్వం సరిగా లేదని ఆయన అన్నారు. డొంకన విజయమౌళితో పాటు కూనారం వార్డు సభ్యులు వెన్నంపల్లి మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి పనసమల్లన్న, మాజీ ఎంపిటిసి కొమురయ్య, వెళ్తు రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేణ సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ సర్పంచు మాదాసు సతీష్, కలిముద్దీన్ సజ్జు ,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అల్లంల దేవేందర్‌యాదవ్, మండల యూత్ అధ్యక్షులు శివరామకృష్ణ, నాయకులురానా వీణ, శ్రీనివాస్, క్రాంతి, కుమార్, లంక సదయ్య, ఆరెల్లి రమేష్, ఆయా గ్రామాల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఫర్ సేవ్ ఆధ్వర్యంలో స్కూల్ కిట్ల పంపిణీ

ఆర్మూర్, అక్టోబర్ 27 (మనం న్యూస్): కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌లో భాగంగా సర్వీస్ నౌ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ స్థాపించిన 'యూత్ ఫర్ సేవ' స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇస్సపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు రాజ గంగారం ఆధ్వర్యంలో స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి రోజా మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామంలోని పాఠశాల అభివృద్ధి కోసం తమ సంస్థ ద్వారా తోడ్పాటు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు స్వరూప హరీష్ , ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జగదీష్, శ్రీనివాస్, లింబాద్రి, కృష్ణారెడ్డి, భాను ప్రకాష్, మాలతి, వీణ మమత ,లీల, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

మంథని, అక్టోబర్ 27, (మనం న్యూస్) : మంథని మండలం మైదుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వేల్పుల పోచం శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఏ ఆర్జీ-3 ఏరియాల్లో పర్యటించిన డైరెక్టర్ ఆపరేషన్స్

రామగిరి, అక్టోబర్ 27, (మనం న్యూస్) : నిర్ధేశించిన లక్ష్యాలను సాధించుకోవడానికి తగిన చర్యలను తీసుకోవాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వి కె శ్రీనివాస్ అన్నారు. శుక్రవారము ఆయన అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిని సందర్శించి, బొగ్గు ఉత్పత్తి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం ఏపిఏ కె.వెంకటేశ్వరులతో పాటు సంబంధిత అధికారులతో సమీక్షా నిర్వహించి, నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవడానికి భవిష్యత్తులో ఏ విధమైన చర్యలు చేపట్టాలన్న అంశంపై దిశ నిర్ధేశం చేశారు. అనంతరం ఆర్జీ -3 ఏరియాలోని ఓసీపీ -2 ఉపరితల గనిని సందర్శించి వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. వారికి ఆర్జీ-3 జీఎం ఎన్, సుధాకరరావు ఉత్పత్తి లక్ష్యాలను అనుగుణంగా తీసుకుంటున్న చర్యపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పీ. ఎలీషా, ఎస్‌వోటు జీఎం డి. భైద్య, ప్రాజెక్ట్ అధికారులు కే. నాగేశ్వరరావు, కే. రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్‌లు టి. రఘురాం, పి. నాగరాజు, ఎస్ఓ ఎం కే. జనార్ధన్, కేవి రామరావులతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినయ్ రెడ్డి ప్రచారం

ఆర్మూర్, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి ఆలూరులోని గగ్గుపల్లి, ఆలూరు, దీకంపల్లి, కల్లెడ గ్రామాల్లో విజయాభేరి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా ఈ గ్రామాలు సస్యశ్యామలం అయి రైతులు ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారు అని, ఈ పదేళ్ల బిఆర్ఎస్ జీవన్ రెడ్డి పాలనలో ఈ గ్రామాల్లో జరిగిన మేలు శూన్యమన్నారు. జీవన్ రెడ్డి చేతకాని తనం వల్ల ఆలూరు మండలం ఏర్పాటులో జాప్యం అయిందని ఇప్పటికి మండల కేంద్రానికి ఉండాల్సిన అర్హతలు సౌకర్యాలు కల్పించటంలో జీవన్ రెడ్డి విఫలం అయ్యారన్నారు, ఒక్క గ్రామంలో కూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కాని ఇళ్ల స్థలలు కాని ఇవ్వలేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాల్ల సాయిరెడ్డి, డేగ పోశెట్టి, కోలా వెంకటేష్, విట్టం జీవన్, ముక్కెర విజయ్, మల్లరెడ్డి, ముత్యం, ఉదయ్, ధర్మపురి, నవనీత్, శ్రీకాంత్, వినోద్, మురళి, శ్రీనివాస్, రవికాంత్ రెడ్డి, జిమ్మి రవి, అబ్దుల్ ఫాయిమ్, అబ్దుల్ బారి, మధు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ కలెక్టర్, సిపి బదిలీ

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి. గోపి, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడులను బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం సాయంత్రం ఉత్వర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 20 మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను బదిలీ చేసిన ఇసి, తాజాగా ఈ ఇద్దరిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల సందర్భంగా జిల్లాలో చోటుచేసుకుంటోన్న పరిణామాలపై విపక్షాలు చేసిన ఫిర్యాదు మేరకు స్పందించిన ఎన్నికల సంఘం ఇద్దరు అధికారులపై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. బదిలీ చేసిన కలెక్టర్, కమిషనర్లను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

నేను నిత్యం ప్రజా సేవకున్ని

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల, అక్టోబర్ 27, (మనం న్యూస్): తాను ఎన్నికలు వచ్చినప్పుడు వచ్చే నాయకున్ని కాదని, నిత్యం ప్రజా సేవకున్నని మంచిర్యాల శాసనసభ్యుడు, బిఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. శుక్రవారం మంచిర్యాల నియోజవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బిఆర్ఎస్ పార్టీ 'మ్యానిఫెస్టో' పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, సిఎం కేసీఆర్ అంటే నమ్మకానికి మారుపేరని ,మానవీయ కోణంలో ప్రజల కోసం ఆలోచన చేసే నేత సిఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాతనే సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతుందని, తెలంగాణను నిలిపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్కే దక్కుతుందన్నారు. అయన ఇంటి ఇంటికి తిరుగుతూ తనను గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మహిళ సంక్షేమానికి పెద్దపీట వేశామని, 'సౌభాగ్య లక్ష్మి, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు సిఎం కేసీఆర్ ప్రకటించారన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 200 ఉన్న పెన్షన్ ను రెండు వేల రూపాయలకు పెంచితే బిఆర్ఎస్ పార్టీ 5 వేల వరకు ఆసరా ఫించన్ అందిస్తామన్నారు. రైతులు, దివ్యాంగులు రైతుబంధు, దివ్యాంగుల పెన్షన్ పెంపు పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి వర్గానికి సంక్షేమ పథకం అందే విధంగా కేసీఆర్ మేనిఫెస్టోను రూపొందించారన్నారన్నారు. ఒక సాధారణ తెలంగాణ ఉద్యమకారుడినైన తనను ఆదరించి, ఆశీస్సులు అందించారని, మరోసారి తనకు టికెట్ ఇచ్చి నిలబెట్టారని, తాను చేసిన అభివృద్ధిని గమనించి, మరింత అభివృద్ధి చేయడానికి తనకు మరోఅవకాశం ఇవ్వాలని, రాష్ట్రంలో సంక్షేమ పథకాల కొనసాగింపుకై మరోమారు బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ ప్రాంతానికి ఏమీ చేయనోల్లు,ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే వచ్చేటోల్ల దొంగ మాటాలు మాట్లాడుతున్న కాంగ్రెస్ గుండాల మాటాలు ప్రజలు నమ్మవద్దన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీని తమను విమర్శించే నైతిక హక్కు ఈ హైదరాబాదు గుండా రౌడికి లేదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రేమ సాగర్ రావు హైదరాబాదులో ఉండటం, ఎన్నికప్పుడు రావడం చేస్తుంటారని అన్నారు. సకల వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సిఎం కెసిఆర్ రుణం తీర్చుకోవాలాంటే నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తును ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

మీ బిడ్డగా ఆశీర్వదించి ఒక్క అవకాశమివ్వండి

- కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 27, (మనం న్యూస్): బిడ్డగా ఆశీర్వదించి తనకు ఒక్క అవకాశమివ్వాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వేములవాడ తిప్పాపూర్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ పాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిప్పాపూర్లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మీ బిడ్డగా ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇచ్చి చేతి గుర్తు పైన ఓటు వేసి ప్రజలకు అందులో బాటలో ఉండే వ్యక్తిని ఒక అవకాశం ఇచ్చి మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద ప్రతినెల 2500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అలాగే గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు. ప్రతి మహిళకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం, గృహలక్ష్మి పథకం కింద 200 యూనిట్లు కరెంటు ఉచితం, ఇల్లు లేని ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఇలా ఎన్నో పథకాలు అమలులో ఉన్నాయని అన్నారు. గెలిచిన వెంటనే సంక్షేమ పథకాలు అమలులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, తుమ్ మధు, కనికరపు రాకేష్,నాగుల విష్ణు, సయ్యద్ సాబీర్,కదిరే రాజకుమార్, మామిడాల శ్రీకాంత్, నాగుల రవీందర్, ఇర్ఫాన్, నాగుల మహేష్, వస్తాది కృష్ణ, భైరగోని చిరంజీవి పెద్ద సంఖ్యలో యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసిపేట గనిపై ఘనంగా రక్షణ పక్షోత్సవాలు

బెల్లంపల్లి, అక్టోబర్ 27, (మనం న్యూస్): కాసిపేట గనిపై 54వ రక్షణ పక్షోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా రక్షణ తనిఖీ కమిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రధాన ద్వారం నుండి బైక్ ర్యాలీగా జాతీయ పతాకం, రక్షణ జండాతో ర్యాలీ నిర్వహించి బాణ సంచాలను పేల్చారు. అనంతరం కమిటీ సభ్యులకు స్వాగతం పలికి వారిని బాజా బజంత్రీలతో వేదిక వద్దకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. హెల్మెట్‌ను వాడక పోవడం వల్ల ప్రమాదాల బారిన పడి విలువైన జీవితాన్ని మధ్యలోనే ముగిస్తున్నారన్నారు. దీని వల్ల కుటుంబాలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడి ప్రాణాలు కాపాడుకొని దేశ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం ఇంచార్జి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రక్షణ జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కె కె గ్రూపు ఏజెంట్ రామ దాసు, మేనేజర్ అల్లావుద్దీన్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, రక్షణ అధికారి సునీల్, ఏరియా ఇంజనీర్ రాంప్రసాద్, తనిఖీ బృందం ప్రవీణ్ విక్రమ్, సాయి నాథ్, శ్రీనివాసులు, ప్రదీప్ కుమార్, జయంత్ కుమార్, తిరుపతి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఫిట్ సెక్రెటరీ లు బైరి శంకర్, మీనుగు లక్ష్మినారాయణ, ఏరియా నాయకులు ఓడ్నిల రాజన్న,దేవి భూమయ్య, సోల్లరుకి శ్రీనివాస్, ఫిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, అండర్ మేనేజర్ నికి, వెంకటేష్, వంశీ కృష్ణ, దిలీప్ కుమార్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషా, సర్వేయర్ వెంకటేశ్వర రావు, ఖాన్, ఇంజనీర్లు బాబు, మదుకర్, బన్న లక్ష్మన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గులాబీ దండులోకి కొనసాగుతున్న చేరికల పర్వం
- నడికూడ గ్రామం కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు
- స్వాగతించిన ఎమ్మెల్యే చల్లా

నడికూడ, అక్టోబర్ 27, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలియజేశారు. శుక్రవారం నడికూడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 100 మందికి పైగా ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతిపక్షాల్లో గుబులు మొదలైందన్నారు. ఆసరా పింఛన్లు రూ. 3 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ రూ. 6 వేలకు పెంపు, ప్రతి మహిళకు రూ. 3 వేల పింఛన్, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ. 15 లక్షలకు పెంపు, రైతు బంధు 16 వేల రూపాయలకు పెంపు, తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యంతో పాటు 5 లక్షల బీమా సౌకర్యం మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలవుతాయన్నారు. గత పాలకుల హయాంలో పరకాల అభివృద్ధికి నోచుకోలేదని, గడిచిన 9 ఏండ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పరిచామన్నారు. రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, పరకాలలో సైతం గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులను నింపారన్నారు. కాంగ్రెస్, బిజెపి లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, 60 గ్యారంటీలు ఇచ్చినా చెయ్యికి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. సంక్షేమం, అభివద్ధి బారాసతోనే సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో కిన్నెర కుమారస్వామి, సిఎచ్ రాజుకుమార్, రాజు, రెడ్డి రవీందర్, కిన్నెర రాజు, సిఎచ్ వెంకటేశ్వర్లు, జంగిలి శ్రీకాంత్, కిన్నెర సూరయ్య, గోనెల శ్రీను, ఆకుల కళ్యాణ్, కిన్నెర నాగరాజు, తాళ్ల సమ్మయ్య, ఈర్ల సమ్మయ్య, కిన్నెర సారయ్య, గొడిశాల రామకష్ణ, కిన్నెర దేవేందర్, సంపత్, కేశవ్, ఆలేటి సుభాష్,అల్లి పరమేష్, కిన్నెర రాజకుమార్, గోపగాని రాజు, తాళ్ల సమ్మయ్య, గోనెల మహేష్, తాళ్ల దేవేందర్, గోనెల రాజేందర్, అల్లం యాకయ్య, బోగీని రాజయ్య,తాళ్ల రమేష్, కుక్కలా రమేష్, రావుల రాజు, తాళ్ల రాజు, తాళ్ల సారంగం, కిన్నెర అంజి, ఎం రాజు, జగన్నాదుల జంపయ్య, బుర్ర శ్రీను, కిన్నెర ప్రశాంత్,ఈర్ల మధుకర్, కిన్నెర కుమారస్వామిలతో పాటు 50 మందికిపైగా చేరారు. ఈ కార్యకమంలో సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఉప సర్పంచ్ కిన్నెర మని, సొసైటీ డైరెక్టర్ ఊర సతీష్ రావు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు వీర్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నన్నపునేని

ఖిలా వరంగల్, అక్టోబర్ 27, (మనం న్యూస్) : ఖిలా వరంగల్ తూర్పు కోటకు చెందిన మాటేటి గణేష్ బాబు ఇటీవల మరణించిగా శుక్రవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి నివాసానికి వెళ్లి గణేష్ బాబు చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఖిలా వరంగల్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

మరో నలుగురి అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

- పెండింగ్‌లోనే కరీంనగర్, సిరిసిల్ల నియోజకవర్గాలు

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27, (మనం న్యూస్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మరో నాలుగు అసెంబ్లీ నియోజవర్గాల్లో బరిలో నిలుపనున్న అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం శుక్రవారం సాయంత్రం ప్రకటించింది. మొత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను మొదటి విడతగా ఏడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్, రెండో విడత మరో నాలుగు స్థానాలతో కూడిన జాబితాను విడుదల చేసింది. కరీంనగర్, సిరిసిల్ల అభ్యర్థిత్వాన్ని ఇంకా ఖరారు చేయలేదు. హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్, చొప్పదండి నుంచి మేడిపల్లి సత్యం, కోరుట్ల అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు, హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా వొడితెల ప్రణవ్ పేర్లను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది.

అమిత్‌షా ప్రకటనతో బిజెపిలో సంబరాలు

హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 27, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడంపై బిజెపి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గంగిశెట్టి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. పట్టణంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా సహకరించాలి

- పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 27, (మనం న్యూస్): ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలంతా సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు ప్రజలను కోరారు. శుక్రవారం హుజరాబాద్ పట్టణంలో ఎన్నికల బందోబస్తుకు వచ్చిన కేంద్ర, రాష్ట్ర బలగాలతో వీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కమిషనర్ విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాబోయే ఎన్నికలకు సంబంధించి 250 మంది బృందంతో కూడిన కేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట, అక్టోబర్ 27, (మనం న్యూస్): మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసేటి వెంకటమల్లు కుమారుడి వివాహం జమ్మికుంట పట్టణంలోని పీవీఆర్ గార్డెన్ లో జరిగింది. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వొడితల ప్రణవ్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందీప్ ముద్దమల్ల రవి, ఎండి. సలీం, వజ్జెపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ గోలి మోహన్

వేములవాడ, అక్టోబర్ 27, (మనం న్యూస్): బీఎస్పీ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రముఖ సైంటిస్ట్, అద్య గోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ గోలి మోహన్ పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా శనివారం గోలి మోహన్ తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా ఎదిగిన మోహన్ పార్టీకి బలోపేతానికి ఎనలేని సేవలు అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరు తెచ్చుకున్న గోలి మోహన్ తన స్వచ్ఛంద సంస్థ ద్వారా వేములవాడ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. మంచి మనసున్న నాయకుడిగా పేరున్న మోహన్ కు ప్రజల ఆశీర్వాదాలు పుష్కలంగా ఉండటంతో తనకు బిఆర్ఎస్ పార్టీ నుండి వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని సిఎం కేసిఆర్, జిల్లా మంత్రి కేటీఆర్ కు విజ్ఞప్తి చేసుకున్నారు.పార్టీ అధిష్టానం అనూహ్యంగా బిఆర్ఎస్ టికెట్ ను చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు కేటాయించడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. దీంతో పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్న మోహన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ నెల 30న బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో పార్టీలో చేరి వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలిసింది.

కేంబ్రిడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- యుఎస్ఎఫ్ఈ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల సునీల్ చారి

కాటారం, అక్టోబర్ 27, (మనం న్యూస్) : మండల కేంద్రంలో గల కేంబ్రిడ్జ్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల సునీల్ చారి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల కేంబ్రిడ్జ్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా విద్యా ప్రమాణాలను పాటించకుండా పాఠశాల యొక్క యాజమాన్యం విద్యాశాఖ నిబంధాలను తుంగలో తొక్కుతూ యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని అయినప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విద్యా ప్రమాణాలలో ఏ ఒక్కటి కూడా పాటించకుండా జీవో :1,41,91 లను బేఖాతారు చేస్తూ విద్యార్థుల కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు సరిగా లేకుండా నడిపిస్తూ ప్రభుత్వ ఆమోదం లేకపోయినా కేంబ్రిడ్జ్ కు ముందు ఎ1 ను ప్రచురిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడ్తూ ఫీజుల రూపంలో వేలాది రూపాయలు దండుకుంటున్నారని అదే విధంగా అసలు ఆమోదం లేకపోయినప్పటికీ పాఠశాల నిర్వహిస్తూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా తయారు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో బోధించే సిబ్బందికి కనీస విద్యార్హతలు లేకపోయినా వారితో పాఠశాల నిర్వహిస్తూ విధ్యా ప్రమాణాలను తుంగలో తొక్కడమే కాకుండా విద్యార్థులు రవాణా చేయడానికి రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ లేకుండా నడిపిస్తూ విద్యార్థుల జీవితాలతో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని పాఠశాలను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

చేతులు లేకపోయినా చరిత్ర సృష్టించింది..

16 ఏళ్లకే ఆర్చరీలో దేశం పేరు నిలబెట్టింది

వైకల్యం శరీరానికే కానీ, ప్రతిభకు కాదు అని నిరూపించింది.. 16 ఏళ్ల శీతల్ దేవి. చేతులు లేకపోయినా కాళ్లతోనే విల్లు ఎక్కుపెట్టి ఒకటి కాదు.. ఏకంగా రెండు బంగారు పతకాలను సాధించిపెట్టింది. దీంతో ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన తొలి ఆర్మ్ లెస్ ఫిమేల్ ఆర్చర్గా రికార్డులకెక్కింది. ఈ రికార్డ్తో ఇప్పుడు శీతల్ పేరు దేశ వ్యాప్తంగా మారుమోగిపోతోంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న పారా ఆసియా గేమ్స్లో భారత్ తరపున ఆర్చరీలో పోటీపడిన శీతల్.. మిక్స్డ్ టీమ్ ఆర్చరీ ఈవెంట్తో పాటు మహిళల వ్యక్తిగత విభాగంలో కూడా బంగారు పతకాలు సాధించి చరిత్ర సృష్టించింది. పారా ఆసియా గేమ్స్లో ఆర్చరీ విభాగంలో భారత్కు బంగారు పతకం రావడమే కాదు.. ఒకే ఎడిషన్లో ఆర్చరీ విభాగంలో 2 బంగారు పతకాలు రావడం కూడా ఇదే తొలిసారి. మొదట మిక్స్డ్ టీమ్ ఆర్చరీ ఈవెంట్లో మరో పారా అథ్లెట్ రాకేశ్ కుమార్తో కలిసి పాల్గొన్న శీతల్.. చైనాకు చెందిన యుషాన్ లిన్, జిన్లియాంగ్ ఐలను 151-149తో ఓడించి గోల్ మెడల్ పట్టేసింది. ఆ తర్వాత ఇండివిడ్యువల్ కాంపౌండ్ ఈవెంట్ ఫైనల్స్లో సింగపూర్ కు చెందిన అలీమ్ నూర్ సయాహిదాను 144-142 తేడాతో ఓడించి విజేతగా నిలిచింది. ఇది మాత్రమే కాదు విమెన్స్ డబుల్స్ విభాగంలో కూడా సిల్వర్ సాధించింది. అయితే శీతల్ జన్మించి నప్పుడు ఫోకోమెలియా సిండ్రోమ్తో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో అవయవాలు అభివృద్ధి చెందవు. దీనివల్లే శీతల్కు చేతులు అభివృద్ధి చెందలేదు. దీంతో చిన్నప్పుడు శీతల్ తనకు చేతులు లేవని చాలా బాధపడేది. కానీ తర్వాత్తర్వాత తన అంగవైకల్యాన్ని జయించేలా, దాన్ని మరిపిం చేలా ఏదైనా సాధించాలనుకుంది. ఆ క్రమంలోనే ఆర్చరీ ఆమెను ఆకర్షించింది. చేతులు లేకపోవడంతో కాళ్లు, పాదాల సాయంతో బో ఎక్కుపెట్టి భుజం, తల సాయంతో యారోను షూట్ చేయడం ప్రాక్టీస్ చేసింది. పట్టుదలగా కృషి చేసి సక్సెస్ సాధించింది. ఇప్పుడు వరుస విజయాలు సాధిస్తూ దేశం పేరు నిలబెడుతోంది.

సఫారీల కొత్త తురుపుముక్క.. వాళ్లు లేని లోటు తీరుస్తున్న జాన్సెన్

భారత్ వేదికగా జరుగుతున్న వన్డే వరల్ కప్లో సౌతాఫ్రికా అంచనాలకు మించి రాణిస్తున్నది. అన్ని రంగాలలో సమిష్టిగా రాణిస్తన్న సఫారీలు.. ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారు. క్వింటన్ డికాక్, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్ వంటి బ్యాటర్లతో పాటు బౌలింగ్లో రబాడా, కొయెట్జ్, ఎంగిడీలు దక్షిణాఫ్రికా విజయాలలో భాగస్వాములవుతున్నారు. వీళ్లందరికంటే సఫారీ విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్న మరో ఆటగాడు మార్కో జాన్సెన్. 23 ఏండ్ల ఈ యువ పేస్ ఆల్ రౌండర్.. అద్భుత ప్రదర్శనలతో ప్రపంచకప్లో సఫారీల సవారీని దగ్గరుండి నడిపిస్తున్నాడు. బౌలింగ్తో పాటు బ్యాటింగ్లో దుమ్ము రేపుతూ పర్ఫెక్ట్ ఆల్ రౌండర్గా ఎదుగుతున్నాడు.

దిగ్గజాల బాటలో..

గతంలో నాణ్యమైన పేస్ ఆల్ రౌండర్లను ప్రపంచ క్రికెట్కు అందించిన చరిత్ర సౌతాఫ్రికాకు ఉంది. బ్రియాన్ మెక్మిలాన్, షాన్ పొలాక్, లాన్స్ క్లూసెనర్తో పాటు వరల్ నెంబర్ వన్ ఆల్ రౌండర్ జాక్వస్ కలిస్ కూడా ఆ దేశానికి చెందినవాడే. 90వ దశకంతో పాటు ఈ శతాబ్దపు తొలినాళ్లలో ప్రొటీస్ జట్టు విజయాలలో కలిస్, పొలాక్, క్లూసెనర్ల పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. కానీ ఈ త్రయం నిష్క్రమణ తర్వాత ఆల్బీ మోర్కెల్ కొద్దిరోజుల పాటు ఆ బాధ్యతలను నిర్వర్తించాడు. మోర్కెల్ రిటైర్ అయ్యాక సౌతాఫ్రికాకు నిఖ్సాన పేస్ ఆల్ రౌండర్ కొరత వేధిస్తోంది. మధ్యలో క్రిస్ మోరిస్ వంటి ఆటగాళ్లు వచ్చినా వాళ్లు అలా వచ్చి ఇలా వెళ్లారు. కానీ రెండేండ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్లోకి ఎంట్రీ ఇచ్చిన జాన్సెన్.. సౌతాఫ్రికాకు పేస్ ఆల్ రౌండర్ కొరతను తీరుస్తున్నాడు. 2022లో భారత జట్టు దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లినప్పుడు టెస్టులలో బ్యాటింగ్లో ఫర్వాలేదనిపించిన జాన్సెన్.. బౌలింగ్లో ఆకట్టుకున్నాడు. వన్డేలలో గతేడాది భారత్తో మ్యాచ్లోనే ఎంట్రీ ఇచ్చిన

జాన్సెన్.. లోయరార్డర్లో ఉపయుక్తకరమైన పరుగులు చేస్తున్నాడు. ఇప్పటివరకూ 20 వన్డేలు ఆడిన జాన్సెన్.. ఏడో స్థానంలో బ్యాటింగ్కు వస్తూ 35.27 సగటుతో 388 పరుగులు చేశాడు. బౌలింగ్లో 31 వికెట్లు పడగొట్టాడు.

వరల్డ్ కప్లో సూపర్ హిట్..

వరల్ కప్లో జాన్సెన్ను దక్షిణాఫ్రికా ప్రధాన బౌలర్గా తీసుకొచ్చింది. రబాడా వంటి వరల్ నెంబర్ వన్ బౌలర్ను సైతం పక్కనబెట్టి జాన్సెన్తో తొలి ఓవర్ వేయిస్తోంది. అతడు కూడా జట్టు నమ్మకాన్ని వమ్ము చేయడం లేదు. ప్రపంచకప్లో ఇప్పటివరకూ ఆరు మ్యాచ్ (పాకిస్తాన్ మ్యాచ్తో కలిపి)లు ఆడిన జాన్సెన్.. ప్రతీ మ్యాచ్లోనూ 2 వికెట్లు (పాకిస్తాన్తో మూడు వికెట్లు) తీసిన అతడు మొత్తంగా 13 వికెట్లు పడగొట్టాడు. ప్రారంభ ఓవర్లలోనే వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్లను ఒత్తిడిలోకి నెట్టడంలో జాన్సెన్ సక్సెస్ అవుతున్నాడు. బంతితోనే గాక బ్యాట్తో కూడా జాన్సెన్ రెచ్చిపోతున్నాడు. ఈనెల 21న ఇంగ్లండ్తో మ్యాచ్లో ఆ 35 బంతుల్లోనే 75 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్లో 26 పరుగులు చేసిన అతడు.. అవకాశం వచ్చినప్పుడల్లా బ్యాట్ ఝుళిపిస్తున్నాడు. ఇప్పటివరకూ ఐసీసీ ట్రోఫీ నెగ్గని జట్టుగా ఉన్న సౌతాఫ్రికాకు జాన్సెన్ మెరుపులతో పాటు మిగతా ఆటగాళ్ల ప్రదర్శన తోడైతే భారత్లో ఆ జట్టు తన చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకోవడం పెద్ద కష్టమేమీ కాదు.

ఫ్రీ హిట్ మిస్ అయిన తరువాత బాబర్ ఆజమ్ ఇచ్చిన ఎక్స్ప్రెషన్..!!

ఐసీసీ ప్రపంచకప్ 2023లో ఆసక్తికరమైన మ్యాచ్ కొనసాగుతోంది. వరుస విజయాలతో దూసుకెళ్తోన్న దక్షిణాఫ్రికాతో ఢీకొడుతోంది పాకిస్తాన్. చెన్నై చెపాక్లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ రెండు జట్లు తలపడుతున్నాయి.

ఈ రెండు జట్లకూ కీలకమైన గేమ్ ఇది.

పాకిస్తాన్కు డు ఆర్ డై మ్యాచ్ ఇది. ఇందులో గెలిస్తేనే ఆ జట్టు సెమీ ఫైనల్స్ చేరడానికి కొద్దో, గొప్పో అవకాశాలు ఉంటాయి. ఓడిందంటే మాత్రం పెట్టే బేడా సర్దుకోక తప్పదు. ఇప్పటివరకు ఆడిన అయిదు మ్యాచ్లల్లో బాబర్ ఆజమ్ సేన గెలిచింది రెండింట్లోనే. వరుసగా మూడు మ్యాచ్లల్లో పరాజయాన్ని చవి చూసింది. హ్యాట్రిక్ ఓటములను మూటగట్టుకుంది.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్కు దిగిన పాకిస్తాన్.. తడబడుతోంది. భారీగా పరుగులు చేయడంలో మరోసారి విఫలమైంది. దక్షిణాఫ్రికా బౌలర్ల ముందు చేతులెత్తేసింది. 36 ఓవర్లల్లో అయిదు వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది పాకిస్తాన్. కేప్టెన్ బాబర్ ఆజమ్ మినహా మిగిలిన వారెవరూ ఎక్కువ సేపు క్రీజ్లో నిల్చోలేకపోతున్నారు.

అబ్దుల్లా షఫిక్- 9, ఇమామ్-ఉల్ హక్- 12 పరుగులు చేసి మార్కో జన్సెన్ బౌలింగ్లో వెనుదిరిగారు. కేప్టెన్ బాబర్ ఆజమ్- 50, వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్- 31, ఇఫ్తికర్ అహ్మద్- 21 అవుట్ అయ్యారు. ప్రస్తుతం సవూద్ షకీల్- 36, షాదబ్ ఖాన్-27 పరుగులతో క్రీజ్లో ఉన్నారు. తబ్రేజ్ షాంసీ-2, గెరాల్ కోయెట్జీ ఒక వికెట్ పడగొట్టారు.

ఈ మ్యాచ్లో బాబర్ ఆజమ్ కాస్త గట్టిగానే ఆడాడు. 65 బంతుల్లో ఒక సిక్సర్, నాలుగు ఫోర్లతో సరిగ్గా 50 పరుగులు చేశాడు. తబ్రేజ్ షాంసీ బౌలింగ్లో వికెట్ కీపర్ క్వింటన్ డికాక్కు క్యాచ్ ఇచ్చి అవుట్

అయ్యాడు. ఈ టోర్నమెంట్లో బాబర్ ఆజమ్ చేసిన మూడో హాఫ్ సెంచరీ ఇది. జట్టు ఇన్నింగ్స్కు కొంత వరకు ఊపిరి పోసింది అతని ఇన్నింగ్స్.

తబ్రేజ్ షాంసీ బౌలింగ్లో బాబర్ ఆజమ్.. ఓ ఫ్రీ హిట్ను మిస్ అయ్యాడు. భారీ షాట్ ఆడబోయాడు గానీ నిరాశపరిచాడు. ఆ ఫ్రీ-హిట్ను బౌండరీగా మలచలేకపోయాననే అసహనం అతని ముఖంలో స్పష్టంగా కనిపించింది. తన ఆగ్రహాన్ని, అసహనాన్ని అతను దాచుకోలేకపోయాడు. ఆ తరువాత అతను ఇచ్చిన ఎక్స్ప్రెషన్స్ బాబర్ అసహనానికి అద్దం పట్టింది. ఫ్రీ హిట్కు బౌండరీ మిస్ అయిన వెంటనే గట్టిగా అరవడం కనిపించింది.

మనం సినిమా

manamcinema

తాజాగా మరో హీరోయిన్ కూడా గ్లామర్ షోలో రెచ్చిపోతుంది. ఆమెవరో కాదు.. మాళవిక మోహనన్. మాస్టర్తో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఈ బ్యూటీ. ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసినా కూడా పెద్దగా గుర్తింపు అయితే రాలేదు. తెలుగులో ఇప్పటి వరకు ఒక్క కూడా చేయలేదు మాళవిక. తొలి సినిమానే ప్రభాస్ లాంటి పాన్ ఇండియన్ హీరోతో నటిస్తుంది ఈ బ్యూటీ. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమాలో మాళవిక మోహనన్ ఓ హీరోయిన్. ఈమెతో పాటు మరో ఇద్దరు బ్యూటీస్ కూడా ఈ సినిమాలో ఉన్నారు. అయితే మెయిన్ హీరోయిన్ మాత్రం మాళవికే. ఈ సినిమాతో తనకు తెలుగులో మంచి గుర్తింపు వస్తుందని నమ్ముతుంది మాళవిక. తమిళంలో విజయ్ లాంటి హీరోతో నటించిన తర్వాత కూడా ఈమెకు పెద్దగా ఫోకస్ అయితే రాలేదు. దాంతో గ్లామర్ షోకు తెర తీసింది ఈ బ్యూటీ. అది కూడా అలాంటిలాంటి గ్లామర్ షో కాదు.. ఏకంగా గూగుల్ తల్లికి కూడా చెమటలు పట్టించేలా రెచ్చిపోతుంది ఈ బ్యూటీ. కచ్చితంగా ఈ అందాల ఆరబోత చూసిన తర్వాత దర్శకుల నుంచి పిలుపు వస్తుందని ఆశపడుతుంది మాళవిక మోహనన్. తాజాగా నీటిలో ఈమె చేసిన హాట్ ఫోటోషూట్ ఒకటి వైరల్ అవుతుంది. రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో బాగా చక్కర్లు కొడుతుంది ఈ ఫోటోషూట్. అందులో వైట్ క్యాస్ట్యూమ్లో అచ్చం దేవకన్యలా మారిపోయింది మాళవిక. ఇంత అందాన్ని చూసిన తర్వాత కూడా మన దర్శక నిర్మాతలు ఈమెపై ఫోకస్ చేయలేదంటే మాత్రం.. అంతకంటే దురదృష్టం మరోటి ఉండదేమో..? ప్రస్తుతానికి తెలుగుతో పాటు తమిళ, మలయాళంలోనూ నటిస్తుంది మాళవిక. రేపు ప్రభాస్ విడుదలైతే కానీ తెలుగులో ఈమె పరిస్థితి ఏంటనేది తెలియదు.

వరుసగా మూడో సెంచరీ కొట్టిన బాలకృష్ణ..



నీ టైమ్ నడుస్తుంది బాబూ.. ఏం ముట్టుకున్నా బంగారం అవుతుంది.. నడిపించండి నడిపించండి అంటున్నారు ఇప్పుడు బాలయ్య అభిమానులు. 60 ఏళ్ళు దాటిన తర్వాత అదృష్టం కలిసొచ్చింది. దానికి ముందు కూడా బ్లాక్బస్టర్స్ ఇచ్చారు కానీ ఇప్పుడు వెర్షన్ 2.0 వర్షన్ బయటికొచ్చింది. తాజాగా సీనియర్ హీరోలలో ఎవరికీ సాధ్యం కాని మరో రికార్డ్ అందుకున్నారీయన. క్రికెట్లో విరాట్ కోహ్లీ సెంచరీల మీద సెంచరీలు కొడుతున్నట్లు.. ఇక్కడ బాలయ్య కూడా ఇదే చేస్తున్నారు. వరసగా సెంచరీల మోత మోగిస్తున్నారు. 60 దాటిన తర్వాత గ్రౌండ్లో అదర గొడుతున్నారు. అఖండ తర్వాత వర్షన్ 2.0 చూపిస్తున్న ఈయన.. తాజాగా మరో అరుదైన రికార్డ్ అందుకున్నారు. భగవంత్ కేసరితో వరసగా మూడో సారి 100 కోట్ల క్లబ్లో అడుగు పెట్టారీ యన. అనిల్ రావిపూడి తెరకెక్కించిన భగవంత్ కేసరి అక్టోబర్ 19న విడుదలైంది. అఖండ, వీరసింహారెడ్డితో పోలిస్తే దీనికి ఓపెనింగ్స్ తక్కువగానే వచ్చాయి. అయితే సెలవులు పూర్తయ్యాక.. బాలయ్య ఆట షురూ అయింది. రోజురోజుకీ కేసరికి క్రేజ్ పెరుగుతుంది. తాజాగా 6 రోజుల్లోనే 100 కోట్ల మైలురాయి అందుకుంది భగవంత్ కేసరి. వరసగా మూడోసారి సెంచరీ కొట్టిన ఏకైక సీనియర్ బాలయ్యే. 1990లో నారినారి నడుమ మురారి, ముద్దుల మేనల్లుడు, లారీ డ్రైవర్ తర్వాత బాలయ్య హ్యాట్రిక్ కొట్టలేదు. 33 ఏళ్ళ తర్వాత అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరితో హ్యాట్రిక్ అందుకోవడమే కాదు.. వరసగా 3 సెంచరీలు కొట్టారీయన. అంతేకాదు.. ఓవర్సీస్లో ఈ మూడూ 1 మిలియన్ మార్క్ అందుకున్నాయి. అదీ ఓ రికార్డ్. మొత్తానికి బాలయ్య ఫుల్ స్పీడ్లో ఉన్నారిప్పుడు.

సోషల్ మీడియాలో యాక్టివ్గా సమంత

సమంత ఇప్పుడు జోరుమీదున్నారు. అలాగని వరుసగా సినిమాలు చేసేస్తున్నారని అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఆమె జోరు మొత్తం సోషల్ మీడియాలోనే కనిపిస్తోంది. లేటెస్ట్గా సాకీ కోసం సమంత చేసిన ఫొటో షూట్ ఇన్స్టాలో ఇన్స్టంట్గా వైరల్ అయింది. నేను బ్రేక్ తీసుకున్నది సినిమాల నుంచేగానీ, సోషల్ మీడియా నుంచి కాదని ఓపెన్గానే షో చేస్తున్నారు సమంత. వారానికి ఒకసారి కచ్చితంగా ఏదో ఒక పోస్ట్ తన హ్యాండిల్ మీద ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, కమర్షియల్స్కి మాత్రం దూరం కాలేదు సామ్. సమంత ఇప్పుడు జోరు మీదున్నారు. అలాగని వరుసగా లు చేసేస్తున్నారని అనుకుంటే తప్పులో కాలేసినట్టే. ఆమె జోరు మొత్తం సోషల్ మీడియాలోనే కనిపిస్తోంది. లేటెస్ట్గా సాకీ కోసం సమంత చేసిన ఫొటో షూట్ ఇన్స్టాలో ఇన్స్టంట్గా వైరల్ అయింది. నేను బ్రేక్ తీసుకున్నదిల నుంచేగానీ, సోషల్ మీడియా నుంచి కాదని ఓపెన్గానే షో చేస్తున్నారు సమంత. వారానికి ఒకసారి కచ్చితంగా ఏదో ఒక పోస్ట్ తన హ్యాండిల్ మీద ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. మయోసైటిస్ గురించి అవగాహన కల్పించడానికి బ్రాండ్ అంబాసిడర్ అయ్యారంటూ ఓ దఫా వైరల్ అయ్యారు సామ్. ఆ తర్వాత కూడా విదేశాల్లో ఆమె తీసుకున్న ఫొటోలు వైరల్ అయ్యాయి. తాను ఎక్కడికి వెళ్లినా, తన ఆలోచనలు ఎలా ఉన్నా, ఏ పుస్తకాన్ని చదువుతున్నా, అందులో నచ్చిన కోట్ ఏం ఉన్నా, వెంటనే అభిమానులతో పంచుకోవడం అలవాటు చేసుకున్నారు సామ్. ఓ వైపు... తానెలా ఉన్నాననే విషయాన్ని కన్వే చేస్తూనే, మరోవైపు తాను రొటీన్గా ఎండార్స్ చేసే బ్రాండ్స్ని ప్రమోట్ చేస్తూనే ఉన్నారు సామ్.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.